http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

మంగళవారం 28 జూలై 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

### బహు శిరస్సుల జల రాక్షసిలా

# హైడ్రా తీరు



- హైడ్రా కమిషనర్‌గా కొనసాగే హక్కు లేదన్న హైకోర్టు
- ఆ పదవి నుంచి తప్పించాలని సీఎస్‌కు ఆదేశం
- ఆయన స్థానంలో మరో అధికారిని నియమించాలన్న న్యాయమూర్తి
- రంగనాథ్ క్షమాపణ అఫిడవిట్ తిరస్కరణ
- అది పశ్చాత్తాపం కాదు.. శిక్ష నుంచి తప్పించుకోవడానికి చేసే ప్రయత్నం మాత్రమే
- పదేపదే మా ఆదేశాలు ఉల్లంఘించి న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించారు
- హైడ్రా కమిషనర్‌గా ఆయనపై 63 ధిక్కరణ కేసులు...
- హైడ్రా ఉద్దేశం మంచిదే అయినా చట్టాన్ని పాటించాల్సిందే..
- గ్రీకు పురాణాల్లోని 'హైడ్రా' అనే బహు శిరస్సుల జల రాక్షసిలానే ఈ హైడ్రా తీరు
- ప్రభుత్వ సంస్థలు చట్టాన్ని అతిక్రమించే స్థాయికి చేరితే అది దేశానికే ప్రమాదకరమన్న హైకోర్టు



## యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై మంగళవారమే చర్చ

- అధికార, విపక్షాల మధ్య కుదిరిన సయోధ్య!
- జూలై 28న యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చ
- పేపర్ లీకేజీలు, పరీక్షల అక్రమాలపై ఉక్కుపాదం మోపేలా చట్టంలో కీలక సవరణలు
- విపక్షాలు నిరసన కొనసాగించడం వల్ల చర్చ సాధ్యపడలేదు

# తెలంగాణకు 13వ స్థానం



- పెట్టుబడులకు అనువైన రాష్ట్రాల ర్యాంకింగ్స్‌లో తెలంగాణకు 13వ స్థానం
- పెద్ద రాష్ట్రాల కేటగిరీలో 10వ ర్యాంకు.. గుజరాత్‌కు అగ్రస్థానం
- ప్రభుత్వ విధానాలు, వ్యాపార అనుకూలత, ఆర్థిక ఆరోగ్యంలో రాష్ట్రానికి మంచి మార్కులు
- మౌలిక సదుపాయాల కల్పన,సంస్థాగత వాతావరణంలో మైనస్ మార్కులు
- నీతి ఆయోగ్ 'ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీనెస్ ఇండెక్స్--2026' నివేదిక వెల్లడి

హైదరాబాద్

పెట్టుబడులకు స్నేహపూర్వక వాతావరణం అంశంలో వివిధ కేటగిరీలు కలిపి తెలంగాణకు 100కు 47.3 మార్కులు వచ్చాయి. తద్వారా దేశవ్యాప్తంగా రాష్ట్రానికి 13వ ర్యాంకు లభించింది. అలాగే దేశంలోని పెద్ద రాష్ట్రాల కేటగిరీలో 10వ ర్యాంకు లభించింది. ఈ మేరకు నీతి ఆయోగ్.. 'పెట్టుబడులకు సంబం ధించిన స్నేహ పూర్వక వాతావరణం సూచిక–2 026'ను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం దేశంలోనే పెట్టుబడులకు అనువైన రాష్ట్రంగా గుజరాత్‌కు అగ్రస్థానం లభించింది. టాప్ 5 రాష్ట్రాల్లో గుజరాత్ (56.6 మార్కులు), మహారాష్ట్ర (53.7), - మిగతా3లో



## భారత కరెన్సీపై పదేళ్ల ఆంక్షలకు తెర

- రూ. 500 నోట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపాల్
- భారత కరెన్సీపై ఆంక్షలు సడలించిన నేపాల్
- రూ. 200, రూ. 500 నోట్ల వినియోగానికి అనుమతి

### 'సర్'కూ ఇది

# ఉపయుక్తం

**ఎల్రక్టానిక్ పద్ధతిలో రాష్ట్రంలోని అన్ని కుటుంబాల వివరాలు నిక్షిప్తం**




- ప్రతి కుటుంబానికి చెందిన 8 అంశాలు నమోదు
- మీ సేవ కేంద్రాల ద్వారా ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ
- ఈ సర్టిఫికెట్ ఎలాంటి హక్కులు కల్పించదు..లబ్ధి కలగదు
- ఉత్తర్వులు జారీ చేసిన రెవెన్యూ శాఖ

హైదరాబాద్

రాష్ట్రంలోని కుటుంబాల వివరాలన్నింటినీ ఎల్రక్టానిక్ పద్ధతిలో నమోదు చేయడం ద్వారా 'ఫ్యామిలీ రిజిస్టర్'రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పలు ప్రభుత్వ సేవలు పొందే విషయంలో కుటుంబ వివరాలకు సంబంధించిన నమ్మకమైన రికార్డును చూపించడంలో ఎదురవుతున్న ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని, కుటుంబ వివరాల పరిశీలనలో ఏకరూపత, సులభంగా అందుబాటులో ఉండటం లక్ష్యంగా రికార్డును రూపొందించాలని సర్కారు - మిగతా3లో



## మరి రేవంత్ రాజీనామా చేయరా?

- సీఎం రేవంత్ విద్యాశాఖ మంత్రిగా ఉండగానే టెన్త్ క్లాస్ పేపర్ లీక్ అయ్యింది
- దేశ హితం కోసం ఏ వ్యవస్థ వచ్చినా తప్పులేదు
- దేశానికి నష్టం చేసే వ్యవస్థ మాత్రం ఉండకూడదు

### ఆకివీడు రామాలయానికి

## సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్



- ఆకివీడు రామాలయానికి సుప్రీంకోర్టు అనుమతి
- నిర్మాణ వ్యతిరేక పిటిషన్ కొట్టివేత
- కలెక్టర్ ఎన్‌వోసీ చట్టబద్ధమేనని స్పష్టీకరణ
- ప్రభుత్వ భూమిలో నిర్మాణానికి అభ్యంతరం లేదన్న కోర్టు



## అలా జరగకపోతే దేశవ్యాప్తంగా మళ్లీ ఆందోళనలు చేపడతాం

- కేంద్రానికి కాక్రోచ్ జనతా పార్టీ వార్నింగ్!
- విద్యార్థులపై పోలీసుల చర్యలు ఒప్పందానికి విరుద్ధమని కేంద్రంపై సీజేపీ ఆరోపణ
- ఎఫ్ఐఆర్‌లు ఉపసంహరించుకొని అరెస్ట్ అయిన వారిని విడుదల చేయాలని డిమాండ్
- అలా జరగకుంటే మళ్లీ దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని వార్నింగ్



## యుద్ధ విరామంతో దిగొచ్చిన చమురు ధరలు

- అమెరికా-ఇరాన్ ఉద్రిక్తత తగ్గడంతో చమురు ధరల పతనం
- బ్రెంట్, డబ్ల్యూటీఐ ధరలు ఏడు శాతం వరకు తగ్గుదల
- దౌత్యపరమైన పరిష్కారంపై మార్కెట్‌లో ఆశలు
- ఇంకా పూర్తిగా తొలగని సరఫరా అంతరాయ భయాలు
- చమురు పతనంతో రూపాయికి భారీ ఊరట

**ఒక్కరోజే 7 శాతం పతనం**

# యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై మంగళవారమే చర్చ

పబ్లిక్ పరీక్షల్లో అక్రమాల నిరోధానికి రూపొందించిన చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై జరిగిన ఆందోళనల్లో విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసినందుకు హోంమంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలంటూ విపక్షాలు నినాదాల మధ్య బిల్లును సభ ముందుకు తీసుకొచ్చింది. అయితే విపక్షాల నిరసనలతో ఎలాంటి చర్చ జరగనుండానే ఉభయ సభలు మంగళవారానికి వాయిదా పడ్డాయి. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధికార, విపక్ష సభ్యులతో చర్చించి సయోధ్య కుదిర్చారు. దీనితో మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది.

పబ్లిక్ పరీక్షల ప్రశ్నపత్రాలను లీక్ చేసే వారిని కఠినంగా శిక్షించడమే లక్ష్యంగా కేంద్రం పరీక్షల్లో అక్రమాల నిరోధక చట్ట సవరణ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టింది. విపక్ష సభ్యుల ఆందోళన మధ్య కేంద్రమంత్రి జితేంద్రసింగ్ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. పేపర్ లీకేజీలు, పరీక్షల అక్రమాలపై ఉక్కుపాదం మోపేలా చట్టంలో కీలక సవరణలు ప్రతిపాదించినట్లు తెలిపారు. అయితే విపక్షాలు నిరసన కొనసాగించడం వల్ల చర్చ సాధ్యపడలేదు. ఈ క్రమంలో సభ మొదట 12 గంటలకు తర్వాత 2గంటలకు వాయిదా పడింది. తిరిగి సమావేశమైన తర్వాత కూడా విపక్షాలు ఆందోళన కొనసాగించగా స్పీకర్ అధికార, విపక్ష సభ్యులకు 3 గంటలు సమయం ఇచ్చారు. విభేదాలు పరిష్కరించుకోవాలని కోరుతూ సభను సాయంత్రం ఐదు గంటలకు వాయిదా వేశారు. అయితే తిరిగి సమావేశమైనా పరిస్థితిలో మార్పు లేకపోవడం వల్ల సభ మంగళవారానికి వాయిదా పడింది.

రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీఛార్జ్ పై చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టాయి. వారి నిరసనల మధ్య సభ మూడు సార్లు వాయిదా పడింది. మధ్యాహ్నం 3 గంటల



సమయంలో బిల్లును సభలో ప్రవేశపెట్టి చర్చించేందుకు సభ్యులు సహకరించాలని రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్ సింగ్ కోరినప్పటికీ విపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించారు. ఈ క్రమంలో సభ సాయంత్రం 5గంటల 15 నిమిషాలకు వాయిదా పడింది. తిరిగి సమావేశమైన తర్వాత చర్చకు సహకరించాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు విపక్షాలను మరోసారి కోరారు.

"పబ్లిక్ ఎగ్జామినేషన్స్‌లో అక్రమాల నిరోధానికి అత్యంత కీలకమైన బిల్లును తీసుకొచ్చాం. ఈ బిల్లుపై చర్చ కోసం నిన్న కోరాను. ఇవాళ ఉదయం నుంచి అభ్యర్థిస్తూనే ఉన్నాను. కానీ మీరు (విపక్షాలు)వ్యతిరేకిస్తున్నారు. మళ్లీ కాంగ్రెస్ వాళు బయటకు వెళ్లి సభలో మమ్మల్ని మాట్లాడనియ్యడం లేదని చెబుతున్నారు. నేను చేతులు జోడించి కోరుతున్నా, మీరు సభలో మాట్లాడండి. కానీ మీరేమో మాట్లడడం లేదు. ఇదేం పద్ధతి?" అని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. అయితే విద్యార్థులపై లాఠీఛార్జ్ విషయంలో హోంమంత్రి ప్రకటన చేయాలని విపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే డిమాండ్ చేశారు. "చర్చకు మేమేమీ భయపడడం లేదు. చర్చకు సిద్ధంగా ఉన్నాం. కానీ హోంమంత్రి సభకు వచ్చి ప్రకటన చేయాలి. లాఠీఛార్జ్ చేసి విద్యార్థులను చావగొట్టారు. దీనిపై సమాధానం చెప్పాలి" అని మల్లికార్జున ఖర్గే అని అన్నారు. దీని తర్వాత ఉపాధ్యక్షుడు హరివంశ్ సభను మంగళవారానికి వాయిదా వేశారు.

అయితే లోక్‌సభలోని అన్నిపక్షాలతో సమావేశమైన స్పీకర్ ఓంబిర్లా అత్యంత కీలకమైన బిల్లుపై చర్చకు సహకరించాలని కోరారు. యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మంగళవారం చర్చ చేపట్టేందుకు అన్నిపక్షాలు అంగీకరించినట్లు పార్లమెంటు వర్గాలు తెలిపాయి.

**ఈ బిల్లులో ఏముంది?**

ఈ ప్రతిపాదిత బిల్లు ప్రకారం, పరీక్షల్లో అక్రమ పద్ధతులను అవలంబిస్తే కనీసం 5 ఏళ్ల నుంచి గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టంలో మార్పులు ప్రతిపాదించారు. జరిమానాను రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షలకు పెంచేందుకు ప్రతిపాదన చేశారు. సర్వీస్ ప్రొవైడర్స్‌కి విధించే జరిమానాను రూ.1కోటి నుంచి రూ.5 కోట్లకు పెంచుతూ నిబంధన చేర్చారు. పరీక్షల నుంచి సర్వీస్ ప్రొవైడర్స్‌ని నిషేధించే కాలాన్ని 4 ఏళ్ల నుంచి 8 ఏళ్లకు పొడిగిస్తూ ప్రతిపాదనలు చేశారు. ఒక వేళ నేరం రుజువైతే, కంపెనీ డైరెక్టర్లు లేదా ఉన్నతాధికారులకు కనీసం 5 ఏళ్ల జైలు శిక్ష, రూ.5 కోట్ల వరకు జరిమానా విధించనున్నారని తెలుస్తోంది.

# అలా జరగకపోతే దేశవ్యాప్తంగా మళ్లీ ఆందోళనలు చేపడతాం

నీట్ ఆందోళనల సందర్భంగా కేంద్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాన్ని ఉల్లంఘించారని ఆరోపిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (జజపా) కేంద్ర ప్రభుత్వానికి మరోసారి వార్నింగ్ ఇచ్చింది. విద్యార్థులపై నమోదైన కేసుల్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో మళ్లీ దేశవ్యాప్తంగా నిరసనలకు దిగుతామని హెచ్చరించింది. సోమవారం రోజు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పార్టీ ప్రతినిధి ఆశుతోష్ రాంకా- బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌లను ఉద్దేశించి పోస్ట్ చేశారు. నిరసనకారులపై ఎలాంటి పోలీసు చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీని పాటించడం లేదని ఆరోపించారు.

బిహార్, బెంగాల్‌లో వందల మంది విద్యార్థుల్ని అరెస్ట్ చేశారని, దిల్లీ సహా ఇతర రాష్ట్రాల్లో ఆందోళనకు మద్దతు ఇచ్చిన వాలంటీర్లను పోలీసులు వేధిస్తున్నారని రాంకా ట్వీట్ చేశారు. నిరసనకారులపై రిజిస్టర్ అయిన అన్ని ఎఫ్ఐఆర్‌లను వెంటనే రద్దు చేయాలని, ఇప్పటికే అదుపులోకి తీసుకున్న విద్యార్థుల్ని విడుదల చేయాలని అన్నారు. ఇంకా భవిష్యత్తులో కూడా కొత్త కేసులు నమోదు చేయబోమని లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అనంతరం మీడియాతో మాట్లాడిన రాంకా- జులై 25న మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో జరిగిన మూడో విడత చర్చల్లో కీలక ఒప్పందం కుదిరిందని వెల్లడించారు. జంతర్ మంతర్ నిరసనలు, జులై 20న జరిగిన ఆందోళనతో పాటు దేశవ్యాప్తంగా జరిగిన నిరసనలకు సంబంధించి నిరసనకారులు, నిర్వాహకులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకోవాలన్న ప్రతిపాదనకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. భవిష్యత్తులో కూడా కొత్త కేసులు నమోదు చేయబోమని హామీ ఇచ్చిందన్నారు.

ఈ ఒప్పందానికి సంబంధించిన డ్రాఫ్ట్ పేపర్లను తాము ఇప్పటికే జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌కు అందజేశామని, మంగళవారం నాటికి ప్రభుత్వం కూడా లిఖితపూర్వక ఒప్పందం ప్రతిని అందిస్తామని చెప్పిందని ఆశుతోష్ రాంకా అన్నారు. ఇరు పక్షాల న్యాయవాదులు పరిశీలించిన తర్వాత తుది ఒప్పందం ఖరారవుతుందని చెప్పారు. మంగళవారం లోపు ప్రభుత్వం లిఖితపూర్వక ఒప్పందాన్ని అందించకపోతే, వివిధ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకున్న విద్యార్థులు, యువతను విడుదల చేయకుంటే కాక్రోచ్ జనతా పార్టీ మళ్లీ దేశవ్యాప్తంగా ఆందోళనలు ప్రారంభించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇదిలా ఉండగా పార్లమెంటులో కూడా ఈ అంశం ప్రతిధ్వనించింది. బిహార్‌లో విద్యార్థులపై పోలీసుల చర్యలు, కాల్పుల ఆరోపణలపై సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర హోం శాఖ



మంత్రి అమిత్ షా దీనికి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**న్యాయసహాయం కోసం ఆన్‌లైన్ ఎయిడ్ ఫండ్!**

నీట్ పేపర్ లీక్ అంశంపై ఆందోళన ముగిసిన తర్వాత కూడా విద్యార్థులపై కేసులు నమోదు చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసిన సీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులు, నిర్వాహకులకు న్యాయ సహాయం అందించేందుకు ప్రజల విరాళాలతో ఆన్‌లైన్ లీగల్ ఎయిడ్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. గతంలో జరిగిన పలు ఉద్యమాల్లో నిరసనలు ముగిసిన తర్వాత పలువురిని లక్ష్యంగా చేసుకొని, తప్పుడు కేసులు పెట్టిన ఘటనలు జరిగాయని సీజేపీ ప్రధాన ప్రతినిధి సౌరవ్ దాస్ అన్నారు. అదే పరిస్థితి మళ్లీ తలెత్తే అవకాశం ఉందనే అనుమానంతో ఉద్యమాన్ని విరమించే ముందు, తర్వాత కూడా సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సలహాలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారికి న్యాయ సహాయం అందించేందుకు తాను రూ. 1 కోటి విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు కపిల్ సిబల్. దేశవ్యాప్తంగా న్యాయవాదులు కూడా ముందుకొచ్చి విద్యార్థులకు న్యాయ సహాయం అందించాలని పిలుపునిచ్చారు.

**ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో తొలి విచారణ వాయిదా**

నీట్- యూజీ 2026 పేపర్ లీక్ కేసు విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో తొలి విచారణ సోమవారం వాయిదా పడింది. ఈ కేసులో సీబీఐ తరఫున న్యాయవాది ఎవరూ హాజరుకాకపోవడంతో న్యాయస్థానం విచారణను ఆగస్ట్ 3 కు వాయిదా వేస్తూ, తదుపరి విచారణకు తప్పనిసరిగా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాలని ఆదేశించింది. ఈ పరిణామంపై కాంగ్రెస్, కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మాట్లాడుతూ- 'పేపర్ లీక్ కేసుల్ని వేగంగా విచారించేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేశామని కేంద్రం చెబుతుంటే, తొలి విచారణకే సీబీఐ న్యాయవాది హాజరుకాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.' అని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రం పేపర్ లీక్‌లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎలా చెప్పగలదని ప్రశ్నించారు.

**జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల సందడి!**


మరోవైపు జంతర్ మంతర్ దగ్గర 36 రోజుల పాటు సాగిన సీజేపీ విద్యార్థుల నిరసనల తర్వాత అక్కడ పరిస్థితులు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. నిరసన శిబిరాలు తొలగించినప్పటికీ, ఆందోళనలు జరిగిన ప్రదేశాన్ని చూసేందుకు దిల్లీతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి విద్యార్థులు, యువత అక్కడికి వస్తున్నారు. కొందరు సెల్ఫీలు తీసుకుంటుండగా, మరికొందరు సోషల్ మీడియాలో చూసిన ప్రదేశాన్ని ప్రత్యక్షంగా చూడాలని వచ్చినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో జంతర్ మంతర్ వద్ద కొత్త నిరసనలు కూడా ప్రారంభమయ్యాయి. గోర్ఖాలాండ్ రాష్ట్ర ఏర్పాటు కోసం గోర్ఖాలాండ్ రాష్ట్రీయ మంచ్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. మరోవైపు మహిళలకు పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని మరో మహిళా సంఘం కూడా నిరసనలు కొనసాగిస్తోంది.

## ఆకివీడు రామాలయానికి సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్



పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో ప్రతిపాదిత రామాలయ నిర్మాణానికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. ఆలయ నిర్మాణాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడంతో నిర్మాణానికి మార్గం సుగమమైంది. జిల్లా కలెక్టర్ జారీ చేసిన నిరభ్యంతర పత్రం చట్టబద్ధమేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వ స్థలంలో నిబంధనల మేరకు ఆలయ నిర్మాణం చేపట్టడంలో ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొంది. ఆలయ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌లో బలం లేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ప్రభుత్వ భూమిలో నిబంధనలకు అనుగుణంగా ఆలయం నిర్మించేందుకు అనుమతి ఇవ్వడంలో తప్పేమీ లేదని వెల్లడించింది. సుప్రీంకోర్టు తీర్పును స్థానికులు, భక్తులు స్వాగతించారు. ఆలయ నిర్మాణ పనులు ఇక వేగం పుంజుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ తీర్పు రామభక్తులకు ఆనందాన్ని కలిగించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు హర్షం వ్యక్తం చేశారు. "ఆకివీడులో రామాలయ నిర్మాణానికి సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆలయ నిర్మాణానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసింది. సత్యం గెలిచింది. ధర్మం గెలిచింది. శ్రీరాముడు గెలిచాడు. జై శ్రీరామ్" అంటూ 'ఎక్స్' వేదికగా స్పందించారు

## యుద్ధ విరామంతో దిగొచ్చిన చమురు ధరలు



అమెరికా-ఇరాన్ మధ్య వారాంతంలో సైనిక దాడులు నిలిచిపోవడంతో అంతర్జాతీయ ముడి చమురు ధరలు సోమవారం భారీగా తగ్గాయి. బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ధర ఏకంగా ఏడు శాతం మేర పడిపోగా, అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) చమురు కూడా ఏడు శాతం వరకు తగ్గింది. దీంతో గత మూడు వారాలుగా కొనసాగిన భారీ ర్యాలీకి తాత్కాలిక బ్రేక్ పడింది. ఇరాన్ ఇకపై అమెరికా దాడులు జరగనంత వరకు తాము కూడా దాడులకు దిగబోమని సంకేతాలు ఇవ్వడంతో ఉద్రిక్తతలు తగ్గుతాయన్న అంచనాలు మార్కెట్‌లో పెరిగాయి. దీంతో బ్రెంట్ చమురు ధర బ్యారెల్‌కు సుమారు 91 డాలర్ల వద్దకు, డబ్ల్యూటీఐ ధర 85 డాలర్ల దిగువకు చేరింది. గత వారంలో హర్మూజ్, బాబ్ ఎల్ మండెబ్ జలసంధుల్లో సరఫరాలకు అంతరాయం ఏర్పడుతుందనే భయంతో బ్రెంట్ ధర 100 డాలర్ల మార్కును దాటిన విషయం తెలిసిందే. అయితే ప్రమాదం పూర్తిగా తొలగిపోలేదని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎర్ర సముద్రంలోని సౌదీ అరామ్‌కో చమురు కేంద్రాలపై హౌతీ తిరుగుబాటుదారుల దాడులు భౌగోళిక ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతున్నట్లు సూచిస్తున్నాయని పేర్కొంటున్నారు. హర్మూజ్ జలసంధి మీదుగా రవాణా కూడా ఇంకా పూర్తిగా సాధారణ స్థితికి రాలేదని గుర్తుచేస్తున్నారు.

## భారత కరెన్సీపై పదేళ్ల ఆంక్షలకు తెర



భారత కరెన్సీ వినియోగంపై నేపాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు పదేళ్లుగా కొనసాగుతున్న ఆంక్షలను సడలిస్తూ, రూ. 200, రూ. 500 విలువైన భారత కరెన్సీ నోట్లను దేశంలోకి తీసుకురావడానికి, తీసుకెళ్లడానికి అనుమతించింది. భారతీయులు, నేపాలీ పౌరులు ఇరు దేశాల మధ్య ప్రయాణించేటప్పుడు రూ. 25,000 పరిమితికి లోబడి ఈ నోట్లను తమ వెంట ఉంచుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో 2016లో భారత్ చేపట్టిన నోట్ల రద్దు అనంతరం విధించిన నిబంధనలకు తెరపడినట్లయింది. నేపాల్ రాష్ట్ర బ్యాంక్ (ఎన్ఆర్‌బీ) ఈ మేరకు ఒక అధికారిక ప్రకటనను తిరిగి జారీ చేసింది. 2016 నవంబర్ 9 తర్వాత ముద్రించిన కొత్త రూ. 200, రూ. 500 నోట్లకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేసింది. నోట్ల రద్దుకు ముందు చెలామణిలో ఉన్న పాత రూ. 500, రూ. 1,000 నోట్లపై నిషేధం యథావిధిగా కొనసాగుతుందని పేర్కొంది. వాస్తవానికి ఈ నిబంధనలు ఫిబ్రవరి 11నే నేపాల్ గెజిట్‌లో ప్రచురితమైనప్పటికీ, అమలులో స్పష్టత కోసం కేంద్ర బ్యాంక్ మరోసారి ఈ ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పులపై ఎన్ఆర్‌బీ ప్రతినిధి గురు ప్రసాద్ పౌడెల్ మాట్లాడుతూ.. నేపాల్ పౌరులు భారత్ నుంచి మాత్రమే ఈ కరెన్సీని దేశంలోకి తీసుకురావాలని, అలాగే నేపాల్ నుంచి భారత్‌కు తప్ప మరే ఇతర దేశానికీ తీసుకెళ్లరాదని స్పష్టం చేశారు. ఈ తాజా నిర్ణయంతో ఇరు దేశాల మధ్య వాణిజ్యం, వ్యాపారం, పర్యాటకం మరింత సులభతరం కానుంది. ముఖ్యంగా నేపాలీ వ్యాపారులు, భారత పర్యాటకులకు ఇది ఎంతో ప్రయోజనం చేకూర్చనుంది. భారత్, నేపాల్ మధ్య స్వేచ్ఛాయుత సరిహద్దు ఉండటంతో పాటు ప్రజల మధ్య, వాణిజ్యపరంగా బలమైన సంబంధాలు ఉన్నాయి. భారత్, నేపాల్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. నోట్ల రద్దు తర్వాత కేవలం రూ. 100, అంతకంటే తక్కువ విలువైన నోట్లను మాత్రమే అనుమతించడంతో ప్రయాణికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు మొత్తం నగదు పరిమితి రూ. 25,000గా ఉన్నప్పటికీ, అధిక విలువ కలిగిన నోట్లను అనుమతించడం వల్ల సరిహద్దుల్లో నగదు లావాదేవీలు సులభతరం కానున్నాయి. ఇతర విదేశీ కరెన్సీల విషయంలో ఎటువంటి డిక్లరేషన్ లేకుండా 5,000 డాలర్ల వరకు దేశంలోకి తీసుకువచ్చే నిబంధన యథాతథంగా కొనసాగుతుంది.

# రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలి



అయోధ్య రామాలయంలో విరాళాల చోరీ ఆరోపణలపై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ఘటనపై రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. ఐజీ ఎస్.కిరణ్? నేతృత్వంలో నలుగురు సభ్యుల బృందం విరాళాల దుర్వినియోగంపై దర్యాప్తు చేస్తోందని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జోక్యం చేసుకున్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, సిట్‌లో ఐదో సభ్యుడిగా ఫోరెన్సిక్ ఆడిటర్‌ను కూడా చేర్చాలని ఆదేశించారు. విరాళాల నిధుల మళ్లింపు, రికార్డుల తనిఖీకి ఫోరెన్సిక్ నిపుణుడి అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై దర్యాప్తును వేగవంతం చేయాలని సిట్‌ను ఆదేశించిన ధర్మాసనం, రెండు వారాల్లో దర్యాప్తు పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించింది. అయితే విరాళాల వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టాలన్న పిటిషనర్ విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. సిట్ ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విచారణ సందర్భంగా సుప్రీంకోర్టుకు కీలక విషయాలు వెల్లడించారు. "మేము ఇన్?స్పెక్టర్? జనరల్ ఆఫ్? పోలీస్? కిరణ్? ఎస్? నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశాం. ఇందులో ఒక డిప్యూటీ ఇన్?స్పెక్టర్? జనరల్ (డీఐజీ), ఒక సీనియర్? సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్? (ఎస్?ఎస్?పీ), ఒక అడిషనల్ సూపరింటెండెంట్? ఆఫ్ పోలీస్? (ఏఎస్?పీ) ఉన్నారు. ఈ బృందంలో ఫోరెన్సిక్? ఆడిటర్?ను కూడా భాగం చేస్తాం. జులై 25న ఏర్పాటైన ఈ సిట్ ప్రస్తుతం ఈ? కేసును దర్యాప్తు చేస్తోంది " అని చెప్పారు. ఇక పిటిషనర్లలో ఒకరి తరఫున హాజరైన సీనియర్ అడ్వకేట్? దేవదత్? కామత్ తన వాదనలు వినిపిస్తూ, "ప్రజలు రూ.500, రూ.1000 నోట్లను విరాళాలుగా ఇచ్చారు. కానీ ఆ డబ్బు ట్రస్ట్?కు చేరలేదు. ట్రస్ట్?కు లభించిన మొత్తాన్ని వెబ్?సైట్?లో ఉంచితే, తమ డబ్బు ఎక్కడకు చేరిందో ప్రజలు తెలుసుకుంటారు. ఇదేమీ లిటిగేషన్? వ్యాజ్యం కాదు" అని అన్నారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం సిట్?కు అన్ని వివరాలు పరిశీలించే అవకాశం ఉంటుందని, పైగా ప్రస్తుతానికి ఈ కేసును క్లోజ్ చేయడం లేదని పేర్కొంది. "ప్రస్తుతానికి మీరంతా సమస్యలను నోట్ చేసుకోండి. ఇప్పుడు మా పూర్తి దృష్టి దర్యాప్తుపైనే ఉంది. మనకు వేగవంతమైన, నాణ్యమైన దర్యాప్తు అవసరం. మూకు నివేదిక సమర్పించమని వారిని అడుగుతున్నాం. మిగిలిన విషయాలను మేము తర్వాతి దశలో నిర్ణయిస్తాం" అని బెంచ్? స్పష్టం చేసింది.

**రాజకీయం చేయొద్దు**

ఇంతకు ముందు అయోధ్య రామమందిర విరాళాల కేసుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును రాజకీయం చేయవద్దని, కోర్టులు రాజకీయాలకు వేదిక కాదని స్పష్టం చేసింది. ఇది ఒక సాధారణ నేరమని, తాము సరైన మార్గంలో దర్యాప్తు జరిగేలా చూస్తామని తెలిపింది. కాగా, ఈ కేసు దర్యాప్తునకు యూపీ గవర్నమెంట్ ఓ సిట్?ను ఏర్పాటు చేసిందని, ప్రస్తుతం ఆ రాష్ట్ర పోలీసులు దానిపై క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారని సుప్రీంకోర్టుకు సొలిసిటర్ జనరల్ వెల్లడించారు. దీనితో సుప్రీంకోర్టు తదుపరి విచారణను జులై 27కు వాయిదా వేసింది.

సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్? వి.మోహనాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసుపై విచారణ చేసింది. ఈ సందర్భంగా అయోధ్య రామమందిర విరాళాల అక్రమాలపై విచారణ సిట్? చేయవచ్చా? అని ఉత్తరప్రదేశ్? ప్రభుత్వాన్ని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. అంతకుముందు సొలిసిటర్ జనరల్ మెహతా మాట్లాడుతూ, కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఉత్తరప్రదేశ్? రాష్ట్ర ప్రభుత్వం స్టేటస్? రిపోర్టు దాఖలు చేసిందని తెలిపారు. "దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటి వరకు 8 మందిని అరెస్టు చేశారు. నేను అంత కంటే ఎక్కువ వివరాలు వెల్లడించలేను" అని అన్నారు. దీనితో కేసును సిట్? దర్యాప్తు చేస్తోందా? అని కోర్టు ప్రశ్నించగా, "నిజానిజాలను తెలుసుకోవడానికి మాత్రమే సిట్? ఏర్పాటు చేశారు. ఇప్పుడు దీనిని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో ఒక నేరం జరిగిందని మాత్రమే సిట్? కనిపెట్టింది" అని తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు.

# ‘సర్’కూ ఇది ఉపయుక్తం

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయించింది. ఈ మేరకు ‘తెలంగాణ ఫ్యామిలీ రిజిస్టర్’ను ఏర్పాటు చేయడంతో పాటు మీ సేవ కేంద్రాల ద్వారా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ జారీకి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర రెవెన్యూ శాఖ కార్యదర్శి డీఎస్ లోకేశ్‌కుమార్ జారీ చేసిన జీవో నం:172 ప్రకారం ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు ఇలా ఉన్నాయి.

పౌరసరఫరాల శాఖ ద్వారా తీసుకునే డేటాబేస్‌లోని రేషన్‌కార్డులో ఉన్న కుటుంబ సమాచారాన్ని రిజిస్టర్‌లో నమోదు చేస్తారు.

--ఈ రిజిస్టర్ కానీ, సర్టిఫికెట్ కానీ దేనికీ అధీకృతం కాదు. కేవలం డేటాబేస్‌లో ఆ కుటుంబ వివరాలను నమోదు చేసుకునేందుకు మాత్రమే ఉపయోపడుతుంది. దీని ద్వారా ఎలాంటి హక్కులూ దఖలు పడవు. ఆస్తులపై ఎలాంటి టైటిల్ రాదు. చట్టపరమైన వారసత్వాన్ని ధ్రువీకరించదు. ప్రభుత్వ పథకాల్లో లబి?ధకి ఉపయోగపడదు.

--నిర్దేశించిన ఫీజును చెల్లించడం ద్వారా మీ సేవా కేంద్రం లేదా ఆన్‌లైన్ పోర్టల్ లేదా మొబైల్ అప్లికేషన్‌లో కుటుంబ సభ్యుడు ఈ రిజిస్టర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

--ఆ కుటుంబ వివరాల్లో పేరున్న మేజర్ అయిన సభ్యుడు మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

--దరఖాస్తు చేసుకున్న రెండు పని దినాల్లో సంబంధిత సర్టిఫికెట్‌ను జారీ చేయాల్సి ఉంటుంది.

--రేషన్‌కార్డులో నమోదై ఉన్న చిరునామా ఆధారంగా సదరు తహశీల్దార్ ఈ రిజిస్టర్ సర్టిఫికెట్‌ను జారీ చేస్తారు. మీసేవా కేంద్రం నుంచి తహశీల్దార్ లాగిన్‌లోకి నేరుగా దరఖాస్తు వెళు




తుంది.

--రేషన్‌కార్డులో నమోదై ఉన్న అన్ని వివరాలను పరిశీలించిన తర్వాత తన డిజిటల్ సంతకంతో సంబంధిత తహశీల్దార్ ఈ సర్టిఫికెట్‌ను జారీ చేస్తారు. ఈ సర్టిఫికెట్‌పై ఐడెంటిఫికేషన్ నంబర్ కూడా ఉంటుంది. మీ సేవా కేంద్రాల నుంచి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశముంటుంది.

--ఇందుకు సంబంధించిన అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్ (ఏపీఐ)ను ఏర్పాటు చేసే బాధ్యత ఎలక్ట్రానిక్ సర?వస్ డెలివరీ (ఈఎస్‌డీ) కమిషనర్‌కు అప్పగించారు. రేషన్‌కార్డుల్లోని వివరాలను పౌరసరఫరాల శాఖ సహకారంతో తీసుకుంటారు. ఈ ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ సేవ అమలును ఆయా జిల్లాల కలెక్టర్లు పర్యవేక్షిస్తారు.

**ఫ్యామిలీ రిజిస్టర్‌లో నమోదు చేసే కుటుంబ వివరాలివే:**

1) ఫ్యామిలీ రిజిస్టర్ ఐడెంటిఫికేషన్ నంబర్ (ఆ కుటుంబ రేషన్‌కార్డు నంబర్)
2) కుటుంబ యజమాని పేరు
3) కుటుంబ సభ్యులందరి పేర్లు
4) యజమానితో కుటుంబ సభ్యుల బంధుత్వం
5) ప్రతి సభ్యుడి వయసు, పుట్టినరోజు
6) పురుషుడు/స్త్రీ/ఇతరులు
7) ప్రతి సభ్యుడి ఆధార్ కార్డు
8) ఇంటి నంబర్, వీధి, గ్రామం/వార్డు, గ్రామ పంచాయతీ/మున్సిపాలిటీ, మండలం, జిల్లాతో కూడిన కుటుంబ చిరునామా.

**‘సర్’కూ ఇది ఉపయుక్తం**

సర్ 2026 ప్రక్రియలో భాగంగా ఆగస్టు 3 వరకు ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్ల నుంచి స్వీకరించి.. ఆగస్టు 10వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు. ముసాయిదా జాబితాలో పేర్లు వచ్చిన వారి వివరాల్లో తేడాలు ఉంటే ఆగస్టు 10 నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు నోటీసులు జారీ చేసి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు(ఈఆర్‌వో) విచారణకు పిలుస్తారు. విచారణకు హాజరైన వారు ఎన్నికల సంఘం నిర్దేశించిన 12 రకాల పత్రాల్లో ఏదో ఒక పత్రాన్ని రుజువుగా సమర్పించాల్సి ఉంటుంది. అందులో 10వ పత్రంగా ఈ ‘ఫ్యామిలీ రిజిష్టర్’సర్టిఫికెట్ కూడా ఉంది. ఏ పత్రాలు లేని వారికి ఇది ఉపయోగపడుతుంది.


# బహు శిరస్సుల జల రాక్షసిలా ‘హైడ్రా’ తీరు

**హైదరాబాద్:** ప్రజల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వ సంస్థలు చట్టాన్ని అతిక్రమించే స్థాయికి చేరుకుంటే అది దేశానికే ప్రమాదకరం. కోర్టుల ఆదేశాలను పక్కనబెట్టి స్వతంత్ర అధికార కేంద్రాలుగా వ్యవహరిస్తే అది న్యాయవ్యవస్థకు ‘మరణ ఘంటిక’గా మారుతుంది. న్యాయపాలన, రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ప్రభుత్వ సంస్థకు అత్యంత ప్రాథమిక బాధ్యత. న్యాయస్థానాన్ని ప్రజలు ఆశ్రయించడం రాజ్యాంగబద్ధమైన ప్రాథమిక హక్కు. కోర్టు తీర్పు అనుకూలంగా వస్తే వెంటనే ఆ ఫలితాన్ని పొందడం అందులో భాగమే. అయితే ఆ తీర్పు అమలు కానంత వరకు న్యాయం జరగనట్లే లెక్క. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరితో వరుసగా ధిక్కార పిటిషన్లు దాఖలవుతున్నాయి. ప్రస్తుతం హైకోర్టులో 9,290 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను ఆ పోస్టు నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తక్షణమే మరో సమర్థ అధికారిని ఆ పోస్టులో నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి స్పష్టం చేసింది. రంగనాథ్ పదేపదే తమ ఆదేశాలు ఉల్లంఘించి న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించారంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఒకే కేసులో మూడు ధిక్కరణ కేసులు నమోదైనా కోర్టు ఆదేశాలపై ఏమాత్రం గౌరవం చూపకపోవడం తీవ్ర ఆందోళనకరమని పేర్కొంది. ఇలాంటి అధికారి హైడ్రా కమిషనర్‌గా కొనసాగితే రాష్ట్రంలో చట్టబద్ధ పాలన ప్రమాదంలో పడుతుందని హెచ్చరించింది. గతంలోనే హెచ్చరించినా ఎలాంటి మార్పు కనిపించలేదంటూ అసంతృప్తి వ్యక్తం చేసింది.

న్యాయస్థానాల గౌరవాన్ని కాపాడేందుకు ఇలాంటి చర్యలు తీసుకోక తప్పడం లేదని వెల్లడించింది. ఆయన దాఖలు చేసిన క్షమాపణను అంగీకరించబోమంటూ సదరు అఫిడవిట్‌ను కూడా తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. హైడ్రా ఏర్పాటు ఉద్దేశం మంచిదే కానీ, ఎవరైనా చట్టాన్ని పాటించాల్సిందేనని తేల్చిచెప్పింది. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి మండలం లోతుకుంట భూ వివాదంలో శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలు చేసిన ధిక్కార కేసుపై జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి ధర్మాసనం సోమవారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా క్షమాపణ కోరుతూ రంగనాథ్ అఫిడవిట్ దాఖలు చేశారు. ప్రభుత్వం తరఫున ఏజీ ఎ.సుదర్శన్‌రెడ్డి, పిటిషనర్ తరఫున న్యాయవాది హరీశ్‌కుమార్ హాజరయ్యారు. అనంతరం న్యాయమూర్తి ఉత్తర్వులు వెలువరించారు.

**తీర్పులు అమలు కాకపోతే హక్కులు నిరర్థకం**

‘ప్రజాస్వామ్య వ్యవస్థలో కోర్టు ఉత్తర్వులను ప్రభుత్వం ఎంత గౌరవిస్తుందనేదే దాని నిబద్ధతకు నిజమైన కొలమానం. న్యాయస్థానాల గౌరవం వాటి తీర్పులను వెంటనే అమలు చేయడంలోనే ఉంటుంది. కోర్టు ఉత్తర్వులు వెంటనే అమలైతేనే పౌరుడు న్యాయం పొందుతారు. అమలు చేయకుండా ఆలస్యం చేయడం కోర్టు ధిక్కరణే. తీర్పులు అమలు కాకపోతే రాజ్యాంగ బద్ధమైన హక్కులే నిరర్థకంగా మారతాయి. ప్రభుత్వ యంత్రాంగంలో వాటి అమలును పర్యవేక్షించే సమర్థమైన వ్యవస్థ ఉండాలి. గ్రీకు పురాణాల్లోని ‘హైడ్రా’అనే బహుశిరస్సుల జల రాక్షసిలా ఈ హైడ్రా మారుతోంది. ఒక తల నరికితే మరిన్ని తలలు పుట్టే భీకర జీవి అది. కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం, మరో




ధిక్కరణ పిటిషన్ దాఖలు కావడం ఇదే తరహాలో కనిపిస్తోంది. అంత పెద్ద రాక్షసిపై అక్కడ న్యాయమే గెలిచింది. అలాగే కోర్టులు కూడా చట్ట పరిపాలనను కాపాడటంలో వెనక్కి తగ్గవు. హైడ్రా అనే పేరుతో పనిచేసే సంస్థ కూడా చట్టంపై పైచేయి సాధించలేదని గుర్తుంచుకోవాలి.

**ఒకే అధికారి.. 63 ధిక్కరణ కేసులు**

2016లో దాఖలైన రిట్ పిటిషన్‌పై కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల తర్వాత కూడా వాటిని అమలు చేయకపోవడంతో 2021లో తొలి ధిక్కరణ కేసు.. 2026లో మరోసారి అదే అంశంపై రెండో ధిక్కరణ కేసు.. ప్రస్తుతం మూడోసారి కూడా కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడంతో ఈ ధిక్కరణ కేసు విచారణకు వచ్చింది. రిట్ పిటిషన్, అప్పీల్, సివిల్ సూట్, సిటీ సివిల్ కోర్టు అప్పీల్ వరకు అన్ని దశల్లోనూ పిటిషనర్‌కు అనుకూలంగానే తీర్పులు వచ్చినా, వాటిని గౌరవించకుండా వ్యవహరించడం అత్యంత విచారకరం. హైడ్రా కమిషనర్‌పై మొత్తం 63 ధిక్కరణ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఒకటిన్నర నుంచి రెండేళ్ల వ్యవధిలో ఒకే అధికారిపై ఇన్ని కేసులు రావడం సాధారణ విషయం కాదు. ఇలాంటి కేసులను విచారించడానికే కోర్టులు ఎంతో విలువైన సమయం వెచ్చించాల్సి వస్తోంది. కోర్టు ఉత్తర్వులను అధికారులు గౌరవించకపోతే న్యాయవ్యవస్థ ఎలా పనిచేస్తుంది? కోర్టులు ప్రజల హక్కులను కాపాడటానికే ఉన్నాయి. ప్రభుత్వ సంస్థలు లేదా అధికారులు దాని ఉత్తర్వులను ధిక్కరించి, పౌరుల హక్కులను కాలరాస్తే.. అది న్యాయవ్యవస్థకే సవాలుగా మారుతుంది. అలాంటి పరిస్థితిని కోర్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోవు.

**క్షమాపణ అంగీకరించే పరిస్థితి లేదు..**

రెండో ధిక్కరణ కేసు విచారణ సందర్భంగా.. పిటిషనర్ ఆస్తిలోకి హైడ్రా అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రవేశించబోరని స్టాండింగ్ కౌన్సిల్ ద్వారా కోర్టుకు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఆ హామీని ఉల్లంఘించి మళ్లీ అదే చర్యలకు పాల్పడటం ఉద్దేశపూర్వక ధిక్కరణకు నిదర్శనం. ఇది సాధారణ తప్పిదం కాదు. కోర్టు ఆదేశాలు తెలిసీ ధిక్కరించిన చర్యగా పరిగణించాల్సి వస్తుంది..’ అని న్యాయమూర్తి పేర్కొన్నారు. రంగనాథ్ దాఖలు చేసిన క్షమాపణ అఫిడవిట్‌ను జడ్జి పరిశీలించారు. ‘నిజమైన క్షమాపణ అంటే పశ్చాత్తాపంతో వెంటనే చెప్పేది. కోర్టు శిక్ష విధించబోతోందని తెలిసిన తర్వాత చెప్పే క్షమాపణకు విలువ ఉండదు. అది పశ్చాత్తాపం కాదు. శిక్ష నుంచి తప్పించుకోవడానికి చేసే ప్రయత్నం మాత్రమే..’ అని వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు తీర్పులను ఉటంకించారు. ఆ క్షమాపణను అంగీకరించే పరిస్థితి లేదన్నారు. పరిపాలనకు ఇచ్చే అధికారాలు ఎంత గొప్పవో, వాటిని దుర్వినియోగం చేస్తే అంతే ప్రమాదకరంగా మారతాయని స్పష్టం చేశారు. పక్షపాతంతో వినియోగిస్తే రాష్ట్ర ప్రజల హక్కులపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు.

**అసాధారణ పరిస్థితుల్లో అసాధారణ సూచన**

కోర్టు ఆదేశాల వరుస ఉల్లంఘన, హామీలను పాటించకపోవడం, ధిక్కరణ కేసులు పెరుగుతుండటం లాంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న తర్వాత హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగడం సముచితం కాదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. ‘గతంలో ఎన్నిసార్లు హెచ్చరించినా మార్పు కనిపించని అధికారిని కొనసాగిస్తే.. చట్టబద్ధ పాలన ప్రమాదంలో పడుతుంది. ఈ నేపథ్యంలో రంగనాథ్‌ను తొలగించి, మరొకరిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని సీఎస్‌కు సూచిస్తున్నాం. అసాధారణ పరిస్థితుల్లో ఇలాంటి అసాధారణ సూచన చేయాల్సి వస్తోంది. హైకోర్టుకు ఆర్టికల్ 215తో పాటు ధిక్కరణ చట్ట ప్రకారం ధిక్కారంపై చర్యలు తీసుకునే అధికారం ఉంది. ప్రజా ఆస్తుల రక్షణ ప్రాధాన్యమే అయినా.. అది చట్టబద్ధంగానే జరగాలి. కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ అధికారులు చేపట్టిన చర్యలతో ప్రభుత్వం లేదా పౌరులకు నష్టం జరిగితే, దాన్ని ప్రభుత్వ ఖజానాపై మోపకుండా, బాధ్యులైన అధికారుల వ్యక్తిగత బాధ్యతగా పరిగణించాలి..’ అని న్యాయమూర్తి తన ఉత్తర్వుల్లో వెల్లడించారు.

## ల్యాండ్ మాఫియా, కబ్జాదారులు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారు : రంగనాథ్

తనపై ఉన్న 63 కంటెంప్ట్ కేసులు బడా భూకబ్జాదారులు వేసినవే అని హైడ్రాకమిషనర్? రంగనాథ్ వెల్లడించారు. రూ. లక్షల కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములు కాపాడామని ఆయన అన్నారు. హైడ్రా కమిషనర్ స్థానం నుంచి రంగనాథ్?ను తప్పించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఆయన పలు వ్యాఖ్యలు చేశారు. హైడ్రా కమిషనర్‌గా చెరువులు, పార్కులు రక్షించానని రంగనాథ్ పేర్కొన్నారు. రూ.1.50 లక్షల కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములు కాపాడామని వెల్లడించారు. చెరువులు, పార్కులు, వేల ఎకరాల ప్రభుత్వ భూములను కాపాడామని తెలిపారు. బడా బాబులు ఆక్రమించిన వందల ఎకరాలను ధైర్యంగా కాపాడినట్లు చెప్పుకొచ్చారు. ల్యాండ్ మాఫియా, కబ్జాదారులు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. శాంతా శ్రీరామ్ అనే స్థిరాస్తి సంస్థ లోతుకుంట భూమి కొట్టేయాలని చూసిందని ఆరోపించారు. సుమారు రూ.10 వేల కోట్ల విలువైన భూమిని కొట్టేయాలని చూసిందని పేర్కొన్నారు. అనుమతి లేకుండా హెరిటేజ్ గుట్టలను బ్లాస్టింగ్ చేస్తున్నారని విమర్శించారు. శాంతా శ్రీరామ్ సంస్థ చెట్లు, గుట్టలను విచ్చలవిడిగా విధ్వంసం చేసిందని వెల్లడించారు. సేవ్ ది రాక్స్ సొసైటీ ఫిర్యాదుతో హైడ్రా రంగంలోకి దిగిందని స్పష్టం చేశారు. తన పై ఉన్న 63 కంటెంప్ట్ కేసులు బడా భూకబ్జాదారులు వేసినవే అని రంగనాథ్ వెల్లడించారు. బతుకమ్మకుంట చెరువును మింగేయాలని ఒకరు చూశారని, రూ.వేల కోట్ల విలువైన లోతుకుంట భూమిని కొట్టేయాలని మరొకరు చూశారని ఆయన స్పష్టం చేశారు. సామాన్యుల ప్లాట్లు కొట్టేసి బడా కాంప్లెక్సులు కట్టాలని సంధ్యా శ్రీధర్‌రావు చూస్తున్నారని ఆరోపించారు. సింగరేణి కార్మికుల ప్లాట్లను కొట్టేయాలని నల్ల మల్లారెడ్డి చూశారని రంగనాథ్ ఆరోపించారు. విలువైన సామాన్యుల ప్లాట్లు, ప్రభుత్వ భూములను ముఖీం ఆక్రమించారని మండిపడ్డారు. అక్రమార్కులందరికీ హైడ్రా కమిషనర్‌గా అడ్డు పడడటమే నేను చేసిన తప్పిదమని తన ఆవేదన వ్యక్తం చేశారు.

## తెలంగాణకు 13వ స్థానం

-మొదటిపేజీ తరువాయి

తమిళనాడు (53.3), ఒడిశా (52.4), మధ్యప్రదేశ్ (48.9) ఉండగా, ఆంధ్రప్రదేశ్ (48.7), కర్ణాటక (48.7), రాజస్తాన్ (48.1), ఛత్తీస్‌గఢ్ (47.5 మార్కులు) రాష్ట్రాలు తెలంగాణ కంటే ముందు వరుసలో నిలిచాయి. దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతపై ఆరు కేటగిరీల్లో పరిశీలన జరిపిన అనంతరం నీతి ఆయోగ్ ఈ మేరకు ర్యాంకులు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన కొన్ని అంశాలు తెలంగాణకు సానుకూలంగా ఉండగా, మరికొన్ని ప్రతికూలంగా ఉన్నాయని ఈ నివేదిక వెల్లడించడం గమనార్హం.

**టీఎస్--ఐపాస్‌కు గుర్తింపు**

పెట్టుబడులకు వివిధ రాష్ట్రాల్లో అనుకూలత విషయంలో పలు అంశాల్లో నీతి ఆయోగ్ అధ్యయనం చేసింది. మొత్తం 84 సూచికల్లో 1,850 మంది పెట్టుబడిదారుల అభిప్రాయాలు, 165 భాగస్వామ్య సంస్థల సూచనలను పరిగణనలోకి తీసుకుంది. దీంతో పాటు కీలకమైన మౌలిక వసతుల కల్పన, వ్యాపార అనుకూల వాతావరణం, వనరులు, ప్రభుత్వ విధానాలు, సౌలభ్యాలు, ఆర్థిక ఆరోగ్యం, సంస్థాగత వ్యవస్థ, పర్యావరణ స్థిరత్వం వంటి సూచికల్లో పాయింట్లు కేటాయించింది. ప్రభుత్వ విధానాలు, వ్యాపార అనుకూల పరిస్థితులు, ఆర్థిక ఆరోగ్యం కేటగిరీల్లో ఈ నివేదిక తెలంగాణకు మంచి మార్కులు ఇచ్చింది. దేశంలోనే అత్యంత సమర్థవంతమైన సింగిల్ విండో వ్యవస్థల్లో టీఎస్--ఐపాస్ ఒకటిగా ఈ నివేదిక గుర్తించింది. దక్షిణ మధ్య రైల్వే కేంద్రంగా ఉండటం, కాజీపేట, సనత్‌నగర్ ప్రాంతాల్లో సరుకు రవాణా సామర్థ్యం పెరగడం వల్ల పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని తెలిపింది.

**సేవా రంగం ప్రధాన బలం**

రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో సేవారంగం ప్రధాన బలంగా నిలుస్తోందని, తెలంగాణలో తలసరి జీఎస్‌డీపీ రూ.2,17,801గా ఉండగా, పరిశ్రమల వాటా 22.5 శాతం, సేవారంగం వాటా 69.3 శాతంగా నమోదైందని, 3.03 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించిందని, ఔషధాలు, మెడిసినల్ కెమికల్స్, బయోటెక్ రంగాలు తెలంగాణ ప్రధాన పరిశ్రమలుగా ఉన్నాయని పేర్కొంది. తెలంగాణకు పారిశ్రామిక బలాలతో పాటు బలహీనతలు కూడా ఉన్నాయని, సంస్థాగత వాతావరణం, మౌలిక సదుపాయాల కల్పన విభాగాల్లో రాష్ట్రం మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని నివేదిక సూచించింది. విరివిగా భూముల లభ్యత ఉన్నా 2022 నాటికే సైబర్, ఆర్థిక నేరాలతో ప్రతికూల వాతావరణం ఏర్పడిందని తెలిపింది. పరిపాలనా వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారడం, సంస్థల సామర్థ్యాన్ని పెంచడం, ప్రభుత్వ సేవల నాణ్యతను మరింత బలోపేతం చేయడం ద్వారా పెట్టుబడులను ఇంకా పెద్దఎత్తున ఆకర్షించే అవకాశం ఉందని కూడా విశ్లేషించింది.

## ‘మరి రేవంత్ రాజీనామా చేయరా?’

**ఢిల్లీ:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మరోసారి ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ విద్యాశాఖ మంత్రిగా ఉండగానే టెన్త్ క్లాస్ పేపర్ లీక్ అయ్యిందని, మరి నీతులు మాట్లాడుతున్న ఆయన ఎందుకు రాజీనామా చేయరని ప్రశ్నించారు. ముందు సీఎం రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ నుంచి మీడియాతో మాట్లాడిన కిషన్‌రెడ్డి.. దేశ హితం కోసం ఏ వ్యవస్థ వచ్చినా తప్పులేదని, దేశానికి నష్టం చేసే వ్యవస్థ మాత్రం ఉండకూడదన్నారు. నేషన్ ఫస్ట్.. పార్టీ నెక్ట్స్ అని అన్నారు. దేశం డిజిటల్ చెల్లింపుల్లో అగ్రస్థానంలో ఉందన్నారాయన. తాము అధికారంలోకి వస్తే తెలంగాణలో చాలా మార్పులు వస్తాయన్నారు కిషన్‌రెడ్డి. తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరగబోతున్నాయని, భవిష్యత్తులో ప్రధాని ,హోంమంత్రి అందరూ నేతలు తెలంగాణలో పర్యటిస్తారన్నారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్‌కి భూమి పూజ చేయాలని, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు ప్లానింగ్ జరుతుందన్నారు.

## నిమ్స్‌లో బ్రెయిన్ స్టిమ్యూలేషన్ సర్జరీ
## 2 గంటల్లోనే శస్త్ర చికిత్స




పార్కిన్సన్స్, వణుకు, మూత్రాశయ నరాల వ్యాధులకు నిమ్స్?లో అధునాతన శస్త్ర అందుబాటులోకి వచ్చాయి. కార్పొరేట్?లో రూ.లక్షలు ఖర్చు అయ్యే ఈ చికిత్సలను ఆరోగ్యశ్రీలో ఉచితంగా సాధారణ రోగులకు అతి తక్కువ ఖర్చు చేస్తున్నారు. గతంలో 5–6 గంటలు పట్టే సంక్లిష్టమైన డీప్? బ్రెయిన్? స్టిమ్యూలేషన్ (డీబీఎస్) చికిత్సను 1–2 గంటల్లోనే విజయవంతంగా పూర్తి చేసే విధానం అందుబాటులోకి తెచ్చినట్లు న్యూరోసర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ డా.వై.వంశీకృష్ణ తెలిపారు. వీటితో పాటు ఎసెన్షియల్ ట్రెమర్ అంటే చేతులు, శరీరం వణకడం, డిస్టోనియా వంటి మూవ్?మెంట్? డిజార్డర్లతో బాధపడే రోగులకు అతితక్కువ సమయంలో డీబీఎస్ చేస్తున్నట్లు తెలిపారు.

ఇంతకముందు ఆపరేషన్ సమయంలో మెదడు నరాల స్పందనను గమనించడానికి రోగిని స్పృహలోనే ఉంచి, స్థానిక మత్తు ఇచ్చి గంటల తరబడి సర్జరీ చేసేవారు. ఇలా చేయడంతో రోగులు నరకం అనుభవించే వారు. లండన్?లో శిక్షణ పొందిన నిమ్స్? న్యూరాలజీ బృందం జనరల్? అనస్థీషియా ఇచ్చి నొప్పి, ఆందోళన లేకుండా అతి తక్కువ సమయంలో పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. శస్త్రచికిత్సకు ముందే అత్యాధునిక ఇమేజింగ్? సాయంతో బ్రెయిన్‌లోని నిర్దిష్ట భాగాలను డిజిటల్‌గా మ్యాపింగ్ చేసి, పక్కా ప్రణాళికతో వ్యాధికి కారణమైన నరాలను స్తంభింపజేస్తారు.

**200లకుపైగా డీబీఎస్ శస్త్ర చికిత్సలు**

దాని ఫలితంగా వణుకును నియంత్రించేందుకు ఎలాంటి పరికరం అమర్చాల్సిన అవసరముండదని డా.వంశీకృష్ణ తెలిపారు. వణుకు, పార్కిన్సన్స్?తో బాధపడే పలువురికి విజయవంతంగా సర్జరీ చేశామన్నారు. రెండున్నరేళ్లలో నిమ్స్?లో న్యూరోసర్జరీ విభాగం 200కిపైగా ఈ 3 సమస్యలకు డీబీఎస్? శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేసింది. దేశంలో ఈ రకమైన చికిత్సలు అందిస్తున్న ప్రభుత్వ వైద్య సంస్థల్లో ఒకటిగా నిలిచింది. తక్కువ వ్యవధిలో అత్యంత కచ్చితత్వంతో రోగులకు చికిత్సలు అందిస్తున్నాం. అత్యంత నాణ్యతతో కూడిన ఫంక్షనల్? న్యూరో సర్జరీ చికిత్సలను అందించడమే మా ముందున్న లక్ష్యం. పేదలకు పూర్తి ఉచితం”

**సరికొత్త చికిత్సలు ఇవే! :**

**రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్**

మందులతో తగ్గని తీవ్రమైన వణుకు సమస్యకు ఎంఆర్? గైడెడ్? రేడియో అబ్లేషన్? చికిత్సను అందుబాటులోకి తీసుకొచ్చారు. గతంలో వణుకు తగ్గించేందుకు పరికరాన్ని శరీరం లోపల అమర్చేవారు. అక్కడ నుంచి రేడియో సిగ్నల్స్? అందించి మెదడులోని నరాలను నియంత్రించేవారు. కొత్త విధానంలో ఎలాంటి పరికరాలు అమర్చకుండానే మెదడులోని డెంటాటో రూబ్రో థాలామిక్? మార్గాన్ని గుర్తించి రేడియోఫ్రీక్వెన్సీ ద్వారా వణుకుకు కారణమయ్యే నరాలనే స్తంభింప చేస్తారు.

**సాక్రల్ న్యూరో మాడ్యులేషన్?**

న్యూరోజనిక్ బ్లాడర్‌తో బాధపడే వారికి తెలియకుండానే మూత్రం పోతుంది. ఇలాంటి రోగుల కోసం సాక్రల్? న్యూరో మాడ్యులేషన్? సేవలను అందుబాటులోకి తెచ్చారు. దీనికి కారణమయ్యే నరాలను నియంత్రణలో తెచ్చి ఉపశమనం కల్పిస్తారు.

# సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ విఫలం

.మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి
కలెక్టరేట్ ఎదుట బిఆర్ఎస్ ధర్నా

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి

రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆరోపించారు. రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కలెక్టరేట్ ఎదురుగా భారీ ధర్నాను నిర్వహించారు ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదన్నారు. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని తక్షణమే స్పందించి సాగునీరు, విద్యుత్, ఎరువుల కొరత వంటి ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఎల్ ని నో పరిస్థితులతో కొట్టుమిట్టాడుతున్న రైతులను మార్కెట్లో వ్యాపారులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీకి గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ సెంటర్లలో రూ. 266.50 కి లభించాల్సిన యూరియా బస్తాను ప్రైవేట్ ఫెర్టిలైజర్ దుకాణాల్లో చట్టవిరుద్ధంగా రూ. 320కి, డిఏపి బస్తాలను రూ.1350కి బదులు రూ.1750కి, ఎన్పీకే బస్తాలను రూ. 1400 కి బదులు రూ. 2300వరకు అధికధరలకు ఫెర్టిలైజర్ వ్యాపారస్తులు విక్రయిస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. అదేవిధంగా యూరియా కోసం వచ్చే రైతులకు బలవంతంగా ఇతర ఎరువులు అంటగడుతున్నారని అన్నారు. తక్షణమే ప్రైవేట్ దుకాణాలపై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో కాళేశ్వరం



ప్రాజెక్టులోని అంతర్భాగమైన కన్నెపల్లి మోటార్లను వెంటనే ప్రారంభించి రైతన్నలకు సాగునీరును అందించాలని డిమాండ్ చేశారు. అప్రకటిత విద్యుత్ కోతల వల్ల వ్యవసాయ మోటర్లు కాలిపోయి రైతులు ఆర్థిక నష్టాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. 2014 ముందు రైతులు రాష్ట్రంలో ఎదుర్కొన్న విద్యుత్ సమస్యలను ప్రస్తుత అదే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి గుర్తు చేస్తుందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అందించినట్లు నిరంతర 24గంటల ఉచిత విద్యుత్ ను నాణ్యమైన త్రీ ఫేస్ ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న పంట విక్రయించిన రైతులకు బర్దాన్ సంచుల డబ్బును వారి ఖాతాల్లో వెంటనే జమ చేయాలని కోరారు. అనంతరం రైతుల ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. ఉద్రిక్తత వాతావరణం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ ముట్టడి



ధర్నా కార్యక్రమం ఒక దశలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కలెక్టరేట్ మెయిన్ గేట్ వద్ద ధర్నా చేస్తూ ఒక్కసారిగా గేటు లోకి కార్యకర్తలు నాయకులు గేట్లను నెట్టుతూ లోపలికి చొచ్చుకు రావడంతో పరిస్థితి అదుపుతప్పి ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. అప్రమత్తమైన పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బంది వారిని అదుపు చేశారు. .ఈ కార్యక్రమంలో నాయకులు వంగళ తిరుపతిరెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ మాజీఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ ఎడ్ల మల్లేశం , వెన్నం రవీందర్ పెంచాల శ్రీధర్, ముత్యాల రాజయ్య, సర్పంచులు గొడుగుల సతీష్, చొప్పరి ఆంజనేయులు, కొండల్ రాజు, తాడిచెట్టు చామంతి శ్రీకాంత్, శ్వేతా వెంకటేష్, ఆకుల శ్రీనివాస్ గౌడ్, మెడగొని శ్రీకాంత్, దేవయ్య, నూనెటి కుమార్ యాదవ్, లవన్, బాలసాని శ్రీనివాస్ గౌడ్ తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు..

# సర్ పై దృష్టి సారించాలి..





గడప గడపకు వెళ్ళి ఓటరు జాబితాలో చేర్చాలి..
పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలి..
ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి టౌన్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు హాజరయ్యారు.

అనంతరం కౌన్సిలర్లు, వార్డ్ ఆఫీసర్లు బూత్ లెవెల్ ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలతో సర్ పై ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు.

జెండా చౌరస్తా నుండి మసీదు చౌరస్తా వరకు గల రోడ్డు వెడల్పు జరగనున్న రోడ్డును వ్యాపారస్తులను కలుస్తూ రోడ్డును పరిశీలించారు. అంతకుముందుదేశ రక్షణ వ్యవస్థకు అణుశక్తిని జోడించిన మిస్సైల్ మ్యాన్, జీవితాంతం భారతమాత సేవకే అంకితమైన మహోన్నత వ్యక్తి , మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

### ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి పట్టణంలో కలిసికట్టుగా సర్ పై దృష్టి సారించాలని మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 36 వార్డులో సర్ కార్యక్రమంపై ప్రతి ఒక్క కౌన్సిలర్, వార్డ్ ఆఫీసర్లు బూత్ లెవెల్ ఆఫీసర్లు ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అవసరమైతే వార్డులో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయించాలని మున్సిపల్ కమిషనర్ కి చూసించారు. పెద్దపల్లి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు పార్టీలకు అతీతంగా సహకరించాలని కోరారు. పట్టణంలోని ప్రధాన రోడ్డు అయిన జెండా చౌరస్తా నుండి మసీదు చౌరస్తా వరకు గల 300 మీటర్ల రోడ్డును వ్యాపారస్తుల కోరిక మేరకు 55 ఫీట్ల వెడల్పు చేయడం జరుగుతుందని దీనికి అందరూ సహకరించాలని కోరారు. రోడ్డు వెడల్పు చేసిన తరువాత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్ అన్ని హంగులతో పాత రోడ్డు సుందరంగా తీర్చిదిద్దుతామని వ్యాపారస్తుల వ్యాపారం మరింత మెరుగు పరిచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చెర్మన్ నూగిల్ల మల్లయ్య,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ , వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్ నయ్యర్ అలీ , పట్టణ కౌన్సిలర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు, బూత్ లెవెల్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీబీ హంట్... భయపడుతున్న అవినీతి అధికారులు

**హైదరాబాద్ :** పుట్టల నుంచి పాములు బయటికి వస్తున్నాయి అనే విధంగా తెలంగాణలో అవినీతి అధికారుల బాగోతం ఒక్కొక్కటిగా బయటపడుతోంది. గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో ఏసీబీ దాడులు ఎలాంటి ఆటంకాలు లేకుండా అత్యంత వేగంగా సాగుతున్నాయి. ఇన్నాళ్లుగా చిన్న స్థాయి అధికారుల మీద పడ్డ శాఖ ఇప్పుడు పెద్ద తలకాయల మీద దృష్టి పెట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏసీబీకి పూర్తి స్థాయి స్వేచ్ఛ ఇవ్వడంతో అధికారులు ఎవరిని వదిలిపెట్ట కుండా దూకుడు ప్రదర్శిస్తున్నారు. కేవలం సాధారణ తనిఖీలు కాకుండా పక్కా సమాచారంతో రాష్ట్రవ్యాప్తంగా దాడులు నిర్వహిస్తూ అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో వేళ్లూనుకున్న లంచావతారాలను పట్టుకోవడానికి ఏకంగా ఒక పెద్ద వ్యూహాత్మక ఆపరేషన్ను ప్రారంభించారు. అవినీతి నిరోధక శాఖ అధికారులు ఇప్పటివరకు ప్రధానంగా రెవెన్యూ, నీటిపారుదల, అటవీ, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్, పోలీస్ శాఖల మీదనే ప్రధానంగా దృష్టి సారించారు. ఈ దాడులలో పట్టుబడిన వారిలో ఎక్కువగా గ్రూప్ వన్, గ్రూప్ టూ కేడర్కు చెందిన అధికారులే ఉన్నారు. అయితే ఇప్పుడు క్షేత్రస్థాయి అధికారులతో పాటు ఏకంగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారుల అవినీతి బాగోతం మీద కూడా ఏసీబీ దృష్టి సారించినట్లు స్పష్టమైన సమాచారం వస్తోంది. ఇటీవల పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ డీఎస్పీ సంగిరెడ్డి భీమిరెడ్డిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేయడం సంచలనం సృష్టించింది. సరిగ్గా 2019 నాటి పాత కేసను మళ్లీ తవ్వి తీసిన పోలీసులు అతని అక్రమ









సామ్రాజ్యాన్ని మొత్తం బట్టబయలు చేశారు. కేవలం ఒక డీఎస్పీ స్థాయి అధికారి ఏకంగా నూట యాభై కోట్ల రూపాయలకు పైగా అక్రమ ఆస్తులను కూడబెట్టడం అందరినీ విస్మయానికి గురిచేసింది. ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లో పనిచేసిన ఒక ఏఈ స్థాయి అధికారి కూడా నూట యాభై కోట్ల రూపాయలకు పైగా అక్రమ ఆస్తులతో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్గా దొరికిపోయాడు. అయితే వీరంతా కూడా కేవలం బినామీలు మాత్రమేనని, అసలు సూత్రధారులు, పాత్రధారులు తెరవెనుక వేరే ఉన్నారని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. కొంతకాలంగా కొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పనితీరు తీవ్ర వివాదాస్పదంగా మారుతోంది. వారంతా నిబంధనలకు విరుద్ధంగా భారీగా ఆస్తులు సంపాదించారనే పక్కా ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఏసీబీ అధికారులు సమగ్రమైన వివరాలు సేకరించి రంగంలోకి దిగారు. అక్రమంగా సంపాదించిన అధికారుల చిట్టా మొత్తం సిద్ధం చేసుకున్న అధికారులు త్వరలోనే వారిని అరెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ పరిణామాలు

## విజయ్ బాటలో ధనుష్...

**చెన్నై :** తమిళ చిత్రసీమలో స్టార్ హీరోల రాజకీయ అరంగేట్రం కొత్తేమీ కాదు. ఓఉఖీ, జయలలిత కాలం నుంచి నేటి విజయ్ వరకు ఎంతోమంది కోలీవుడ్ స్టార్స్ పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి సంచలనం సృష్టించారు. ఇప్పుడు ఇదే బాటలో ధనుష్ కూడా అడుగులు వేస్తున్నారా? అంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. తాజాగా తన అభిమానులు నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ధనుష్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తమిళనాడు పొలిటికల్ సర్కిల్స్లో కాకరేపుతున్నాయి. తన ఫ్యాన్ బేస్ను ప్రత్యక్ష రాజకీయాల వైపు మళ్లించేందుకే ఆయన ఈ ప్లాన్ వేస్తున్నారనే చర్చ మొదలైంది. అభిమానులను ఉద్దేశించి ధనుష్ మాట్లాడూతూ.. ఇంతమంది ఒకే చోట కలవడం చిన్న విషయం కాదు. మీ ఐక్యతలో ఎంతో శక్తి ఉంది. ఆ శక్తిని కేవలం సినిమా వేడుకలకు, ఆడియో లాంచ్లకే పరిమితం చేయకండి. ఆ బలాన్ని ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించండి. మీ మీ ప్రాంతాల్లోని ప్రజల కష్టాలను, వారి అవసరాలను తెలుసుకుని సహాయం చేయండి. మిమ్మల్ని చూసి నేను గర్వపడేలా మీ ఆర్గనైజేషన్ పనిచేయాలి అని పిలుపునిచ్చారు. పైకి ఇది కేవలం సేవా కార్యక్రమాల పిలుపులా కనిపించినా.. దీని వెనుక పెద్ద పొలిటికల్ స్కెచ్ ఉందనేది పొలిటికల్ విశ్లేషకుల అభిప్రాయం. గతంలో విజయ్ కూడా అభిమానులను సామాజిక సేవా కార్యక్రమాల్లోకి దించి, ఆ తర్వాతే తమిళగ వెట్రి కజగం పార్టీని ప్రకటించారు.?ఇప్పుడు ధనుష్ కూడా తన అభిమాన సంఘాలను గ్రౌండ్ లెవల్లో ప్రజలకు దగ్గర చేయడం చూస్తుంటే.. ఆయన కూడా సైలెంట్గా భవిష్యత్ రాజకీయాలకు పునాదులు వేసుకుంటున్నారనే వార్తలకు బలం చేకూరుతోంది. సినిమాల్లో వరుస ప్రాజెక్ట్లతో బిజీగా ఉంటూనే, మరోవైపు ధనుష్ వేస్తున్న ఈ పొలిటికల్ అడుగులు కోలీవుడ్లో హాట్ టాపిక్గా మారాయి

## పరారీలో ఉదయ్ కృష్ణారెడ్డి...

**హైదరాబాద్ :** అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆల్ ఇండియా సర్వీస్కు ఎంపికై, దేశానికి రక్షణగా నిలవాల్సిన ఒక ట్రైనీ ఐపీఎస్ అధికారి వరుస తప్పిదాలతో తన భవిష్యత్తును తానే స్వయంగా ప్రమాదంలో పడేసుకుంటున్నారు. సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీ లో శిక్షణ పొందుతున్న సమయంలో చోటుచేసుకున్న వివాదం నుంచి ఇప్పటివరకు ట్రైనీ ఐపీఎస్ అధికారి ఎం. ఉదయ్ కృష్ణారెడ్డి వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. లీగల్ అడ్వైజ్ తీసుకుని బాధ్యతాయుతంగా చట్టాన్ని ఎదుర్కోవాల్సిన అధికారి.. ముందస్తు ప్రణాళిక లేకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటూ, విచారణాధికారులకు చిక్కకుండా పరారవడం ఆయన లీగల్ పొజిషన్ను మరింత బలహీనం చేస్తోంది. ఈ వివాదానికి మూలం పోలీస్ అకాడమీ శిక్షణ కాలంలోనే పడింది. వివాహిత అయిన తోటి మహిళా ట్రైనీ ఆఫీసర్తో సన్నిహిత సంబంధం కొనసాగించడం, ఆ తర్వాత వారి మధ్య తలెత్తిన విభేదాలు పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కే వరకు వెళ్లడం మొదటి తప్పిదమైతే.. దాన్ని సరిదిద్దుకునే అవకాశం ఉన్న దశలో కేసు తీవ్రతను తగ్గించుకోలేకపోవడం రెండో తప్పిదంగా మారింది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్లో సదరు మహిళా అధికారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు కావడం, అకాడమీ నిబంధనలు మరియు సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనల కింద ఇప్పటికే ఆయన సస్పెన్షన్కు గురికావడంతో కెరీర్ మొదటికే ఎసరు వచ్చింది. కేసు నమోదైన తర్వాత పరిస్థితిని నైతికంగా, సాంకేతికంగా ఎదుర్కోవాల్సింది పోయి.. ఆత్మహత్యాయత్నం నాటకం ఆడటం, సూసైడ్ నోట్ పేరుతో మరికొందరిపై ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియా, ప్రింట్ మీడియా ముందుకు రావడం ఉదయ్ కృష్ణారెడ్డి చేసిన మరో పెద్ద పొరపాటు. హైదరాబాద్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన అనంతరం పోలీసుల విచారణకు సహకరించకుండా కనిపించకుండా పోవడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసింది. డిపార్ట్మెంట్కు, పోలీసులకు ఇచ్చిన రెండు చిరునామాల్లోనూ ఆయన అందుబాటులో లేకపోవడంతో నోటీసులు సైతం అందజేయలేని పరిస్థితి ఏర్పడింది. చట్టాన్ని రక్షించాల్సిన అధికారి స్థానంలో ఉండి, చట్టం నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడం ఐపీఎస్ అధికారులకు వర్తించే ఆల్ ఇండియా సర్వీసెస్ డిసిప్లిన్ రూల్స్ ప్రకారం తీవ్రమైన నేరం. "చట్టం చేతులు చాలా పొడవు.. ఎంత తప్పించుకుంటే అంతగా ఇరుక్కుపోతారు" అనే కనీస స్పృహ ఒక ఐపీఎస్ అధికారికి లేదు. ఉదయ్ కృష్ణారెడ్డి పరారీలో ఉండటం మాని, ధైర్యంగా విచారణాధికారుల ముందుకు వచ్చి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడానికి చట్టపరమైన మార్గాలను అన్వేషించాలి. ఒకవేళ తప్పు జరిగినట్లయితే, చట్టపరిధిలోనే న్యాయపోరాటం చేస్తూ సెటిల్మెంట్ ద్వారా లేదా తక్కువ శిక్షతో బయటపడేలా చూసుకుని సర్వీసును కాపాడుకునే ప్రయత్నం చేయాలి తప్ప.. విచారణకు సహకరించకుండా కనిపించకుండా పోతే సర్వీస్ నుంచి డిస్మిస్ య్యే ప్రమాదం ముంచుకొస్తుంది. కష్టపడి సాధించిన డ్రీమ్ కెరీర్ను నిలబెట్టుకోవాలంటే ఇప్పటికైనా ఆయన విచారణకు అందుబాటులోకి రావడం ఒక్కటే ఏకైక మార్గం

## రాజకీయాలకు సిద్ధప్ప గుడ్ బై

**బెంగళూరు :** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య ప్రత్యక్ష ఎన్నికల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు సంచలన ప్రకటన చేశారు. 2028లో జరగబోయే కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. నేటి రాజకీయం తీవ్రంగా కలుషితమైందని, అవినీతిమయంగా మారిన ప్రస్తుత రాజకీయ వాతావరణంలో నిజాయితీతో కూడిన రాజకీయానికి స్థానం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండ్య జిల్లా కేఆర్ పేట్లో శనివారం జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ఆ తర్వాత సోషల్ మీడియా ద్వారా ఈ వివరాలను పంచుకున్నారు. వయస్సు పైబడటం, ఆరోగ్యం క్షీణించడం కూడా తన నిర్ణయానికి ప్రధాన కారణాలని సిద్ధరామయ్య వివరించారు. ప్రస్తుతం తనకు 79 ఏళ్లు ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వ పదవీ కాలం ముగిసేసరికి తనకు 81-82 ఏళ్లు వస్తాయని పేర్కొన్నారు. గతంలో ఉన్నంత శారీరక సామర్థ్యం, ఉత్సాహంతో పని చేయడం ఇకపై సాధ్యం కాదని ఆయన తెలిపారు. వరుణ నియోజకవర్గ ప్రజలు మళ్లీ పోటీ చేయాలని తనపై ఒత్తిడి తెస్తున్నప్పటికీ, ఇకపై ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకూడదని గట్టి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. గత కాలపు రాజకీయాలను గుర్తుచేసుకుంటూ.. ఒకప్పుడు ఎన్నికల్లో పోటీ చేస్తే నియోజకవర్గ ప్రజలే డబ్బులు ఇచ్చి గెలిపించేవారని, కానీ నేడు గెలవాలంటే ప్రజలకే డబ్బులు పంచాల్సిన పరిస్థితులు దాపురించాయని సిద్ధరామయ్య ఆవేదన చెందారు. 1978లో తాలూకా బోర్డు సభ్యుడిగా ప్రారంభమైన తన 50 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో గెలుపోటములను చూశానని, అయితే ఎన్నడూ తన సిద్ధాంతాలకు, అంతరాత్మకు విరుద్ధంగా ప్రవర్తించలేదనే సంతృప్తి తనకు ఉందని వ్యాఖ్యానించారు. 2028 నాటికి తన రాజకీయ జీవితం అర్ధ శతాబ్దం పూర్తి చేసుకుంటుందని సిద్ధరామయ్య తెలిపారు. ఎన్నికల బరి నుంచి తప్పుకున్నప్పటికీ, రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉంటూ ప్రజా సమస్యలపై తన గొంతుకను వినిపిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. గత ఐదు దశాబ్దాలుగా కర్ణాటక ప్రజలు తనను తమ కుటుంబ సభ్యుడిగా ఆదరించారని, వారి రుణం తీర్చుకోవడానికి తన శేష జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. పూర్తి కాలం సీఎంగా కొనసాగాలనుకున్న ఆయనకు హైకమాండ్ షాకిచ్చింది. డీకే శివకుమార్ ను పదవిలో కూర్చోబెట్టారు

## షర్మిళకు సీరియస్.. లైట్ తీసుకున్న జగన్

**హైదరాబాద్ :** షర్మిలకు ఉదర సంబంధిత సర్జరీ జరిగినా కూడా జగన్మోహన్ రెడ్డి కనీసం స్పందించకపోవడంపై చర్చనీయాంశమైంది. రాజకీయంగా ఎన్నో విబేధాలు, వాదనలు ఉండటం సహజమే అయినప్పటికీ, కుటుంబ బంధాలు, తోడబుట్టిన రక్త సంబంధాల విషయంలో అనుసరించే తీరు ఒక వ్యక్తి నైతికతను తేటతెల్లం చేస్తుంది. కేడర్కు, ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా తాను ముందుంటానని, వారి వెంటే నడుస్తానని పదే పదే చెప్పుకునే జగన్.. సొంత చెల్లెలు షర్మిలకు ఆపరేషన్ జరిగితే కనీసం పలకరించకపోవడం, ఒక చిన్న సానుభూతి ట్వీట్ కూడా చేయకపోవడం అమానుషమనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయంగా ప్రత్యర్థులుగా ఉన్నవారే మానవతా దృక్పథంతో స్పందించడం గమనార్హం. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ లాంటి రాజకీయ ప్రత్యర్థులే స్వయంగా స్పందించి షర్మిల ఆరోగ్యం కుదుటపడాలని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి సోషల్ మీడియా వేదికగా ట్వీట్లు చేశారు. కానీ, రక్త సంబంధం ఉన్న సొంత అన్న అయిన జగన్ మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నంగా వ్యవహరించి మౌనం వహించారు. రాజకీయ ప్రత్యర్థులకు ఉన్న కనీస స్పందన కూడా తోడబుట్టిన చెల్లెలు విషయంలో సొంత అన్నకు లేకపోవడం ఆయన నైతికతను పూర్తిగా ప్రశ్నార్థకం చేస్తోంది. ఒక రాజకీయ నాయకుడిగా ఎంతటి కక్షలు, విభేదాలు ఉన్నప్పటికీ, కుటుంబ సభ్యుల అనారోగ్య సమయాల్లో మానవత్వాన్ని ప్రదర్శించడం భారతీయ సంస్కృతిలో భాగం. కానీ ఇక్కడ రాజకీయ కక్షలు, విభేదాలు ఏకంగా రక్త సంబంధాల కంటే కూడా ఎక్కువైపోయాయా అనే అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయి.

# ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రైలు రోకో విజయవంతం చేయాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు మతోన్మాదులకు వ్యతిరేకంగా నేడు కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలు ప్రజాతంత్ర వాదులు పోరాడాలని క్విట్ ఇండియా స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకోవాలి అందుకోసం దేశవ్యాప్తంగా 2026 ఆగస్టు 10న రాష్ట్రవ్యాప్తంగా జైలు బరో నిర్వహించాలని సిఐటియు, రైతు సంగం, వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్ణయించాయని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ అన్నారు.జైలు భరో కార్యక్రమానికి సంబంధించి కరపత్రం యుటిఎఫ్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం నయా ఉదారవాద సంస్కరణలు దుందుడుకుగా అమలు చేస్తున్నదని అందులో భాగంగానే లేబర్ కోడ్ లో అమలుకు ఫైనల్ రూల్స్ ను నోటిఫై చేసిందని అదేవిధంగా విద్యుత్ సవరణ బిల్లు 2025,విత్తన చట్టానికి సవరణలు ప్రతిపాదించారని అన్నారు.సులభ తర వ్యాపారం డూయింగ్ బిజినెస్ పేరుతో పెట్టుబడిదారుల గరిష్ట లాభాల కోసం కార్మిక చట్టాలను రద్దు చేసిందని రోజువారి పని దినాన్ని ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచుకునేందుకు యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చారని అన్నారు. సమ్మె హక్కు కాలరాస్తూ ఆంక్షలు విధించారని అన్నారు. కార్మిక సంఘాల గుర్తింపు, రిజిస్ట్రేషన్ ను కష్టతరం చేశారని కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు కార్పొరేట్ అనుకూల విధానాలను ఎండగడుతూ గ్రామ గ్రామాన బస్తీలు పారిశ్రామిక నివాస ప్రాంతాల్లో విస్తృతంగా సభలు సమావేశాలు నిర్వహిస్తామని రాష్ట్రవ్యాప్తంగా డివిజన్ మండల కేంద్రాల్లో జైలు బరో కార్యక్రమంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ,ప్రజాస్వామ్యవాదులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింత ఆంజనేయులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు, నాయకులు యాదయ్య, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణయ్య, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో 36,37 భుత్‌లలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల మార్పులు, దరఖాస్తుల స్వీకరణ తదితర ప్రక్రియలను పరిశీలించి మిగిలిన ఓటర్ల జాబితాను పూర్తి చేయాలని డిఎల్ఏ బిఎల్ఓ లతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఓటరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని వారుసూచించారు. కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను నమోదు చేసుకోవడం లేదా సవరించుకోవడానికి అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పనిచేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు భగవాన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అనిత శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోపాల్, వార్డు సభ్యులు రాజేందర్ నాయక్, రఘుమరెడ్డి, ప్రవీణ్, బాలరాజ్,కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, డేవిడ్, నర్సింహా రెడ్డి జంగయ్య, మరియుగ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి యువత పార్టీలో చేరిక

**కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కల్వకుర్తి నియోజకవర్గం లోని యువత ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, తెలంగాణ అభివృద్ధి కోసం పార్టీ చేసిన కృషిని చూసి యువత స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు, బాధ్యతలు కల్పిస్తూ కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామని తెలిపారు.అదేవిధంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పై స్పందిస్తూ ఇది విద్యార్థుల విజయమే -- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా స్వాగతించదగిన పరిణామం అని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాటానికి లభించిన విజయమని అన్నారు దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజన సంఘాలు, తల్లిదండ్రులు విద్యా వ్యవస్థలో చోటుచేసుకున్న అవకతవకలు, పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలపై నిరంతరం పోరాడిన ఫలితంగానే ఈ పరిణామం చోటుచేసుకుందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడకుండా, విద్యా వ్యవస్థపై ప్రజల్లో కోల్పోయిన విశ్వాసాన్ని పునరుద్ధరించేలా సమగ్ర సంస్కరణలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగానే దేశవ్యాప్తంగా ఆందోళనలు చెలరేగాయని విమర్శించారు.ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పారదర్శకమైన పరీక్షల నిర్వహణ, బాధ్యులపై కఠిన చర్యలు, విద్యార్థుల హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని గోలి శ్రీనివాస్ రెడ్డి కోరారు.చివరిగా,విద్యార్థుల ఐక్యత, ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటమే ఈ విజయానికి కారణమని, విద్యార్థుల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో కల్వకుర్తి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్, నల్లచెరువు మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి,జేపల్లి వార్డు సభ్యులు గోపాల్ నాయక్, బి ఆర్ ఎస్వీ తరుణ్ నాయక్,రాజు, ప్రకాస్, శ్రీరామ్,శివరాం,రాహుల్,వసంత్,అలాజి, వీర,రాంతేజ, మహేష్, రామాంజి,సశాంక్,శివ,మహేష్, మహేష్, ప్రవీణ్, సాయి,చందు, ఆనంద్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జలసిరి కార్యక్రమంపై గ్రామసభ నిర్వహించిన పడకల్ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



తలకొండపల్లి మండలం పడకల్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జలసిరి కార్యక్రమంపై గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తలకొండపల్లి ఎంపీడీవో సీతారామమ్మ మాట్లాడుతూ, వర్షపాతం తగ్గిన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఇంటి వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, భూగర్భ జలాల సంరక్షణకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన రైతులు ఫార్మ్ పాండ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.వ్యవసాయ శాఖ ఏఈఓ త్రిలోక్య మాట్లాడుతూ, ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగు చేసే ఆకుతడి పంటలను సాగు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ జిల్ల నాయకులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాఘవేందర్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు, రైతులు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నంచర్ల రైతు వేదికలో ఘనంగా విత్తన మేళా



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

మహమ్మదాబాద్ మండలం నంచర్ల రైతు వేదికలో విత్తన మేళ వ్యవసాయ శాఖఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన ధృవీకరించిన విత్తనాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు విత్తన మేళా నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జె. నరేందర్ మాట్లాడుతూ, ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు, ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పెసర, మినుములు, నువ్వులు పొద్దుతిరుగుడు, కూరగాయలు పంటలను సాగు చేయడం అనుకూలమని సూచించారు. తక్కువ వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు అలాగే ధృవీకరించిన విత్తనాలను మాత్రమే వినియోగించాలని, ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తన విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. విత్తే ముందు విత్తన శుద్ధి చేయడం వల్ల మంచి మొలక శాతం లభించడంతో పాటు విత్తన ద్వారా సంక్రమించే తెగుళ్లను నివారించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్ గాయత్రి దేవి మాట్లాడుతూ, రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ నాణ్యమైన విత్తనాలతో శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని కోరారుఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈఓ లు దీపిక, నిఖిత,రక్షిత, రైతులకు వివిధ పంటలకు అనువైన విత్తన రకాలు, విత్తన శుద్ధి, విత్తన మోతాదు, విత్తే సమయం, పంట యాజమాన్య పద్ధతులు మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ విత్తన మేళాలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కెయం నారాయణ, బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు బిక్షపతి, వార్డ్ నెంబర్స్ చిన్న రెడ్డి, గువ్వ మాధవులు, రైతులు ఎండి ఈసా, తిరుమల్ రెడ్డి,వెంకటయ్య, అంజిలయ్య , తదితర రైతులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గా పులిజాల పరశురాములు ఎన్నిక



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండల కేంద్రంలో ఆదివారం ఏఐటీయూసీ కార్మిక సంఘం నాగర్ కర్నూల్ జిల్లా 3వ మహాసభలు విజయవంతం గా జరిగాయి. ఈ మహా సభలకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉప కార్యదర్శి నరసింహ హాజరయ్యారు. మహాసభ అనంతరం జిల్లా నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. కల్వకుర్తి ప్రాంతానికి చెందిన పులిజాల పరశురాములు ను ఏఐటీయూసీ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గా ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. నాపై నమ్మకం వచ్చి జిల్లా బాధ్యతలు ఇచ్చిన ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## శాంతి భద్రతలను కాపాడడంలో సి ఆర్ పి ఎఫ్ వీర జవాన్ల పాత్ర గొప్పది



**సేవలను అభినందించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

దేశ సమగ్రత, శాంతిభద్రతల పరిరక్షణలో మహోన్నతమైన సేవలు అందిస్తూ, ధైర్యం, క్రమశిక్షణ, త్యాగానికి ప్రతీకగా నిలుస్తున్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సి ఆర్ పి ఎఫ్ వీర జవాన్లందరికీ తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జిల్లా నాయకుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, వామపక్ష తీవ్రవాదాన్ని అణచివేయడం, శాంతిభద్రతలను పరిరక్షించడం, దేశ అంతర్గత భద్రతను కాపాడడంలో సి ఆర్ పి ఎఫ్ ఎల్లప్పుడూ ముందంజలో నిలిచిందని కొనియాడారు.దేశ ప్రజల భద్రత కోసం సేవా దృక్పథం, విధేయతతో నిరంతరం విధులు నిర్వహిస్తున్న సి ఆర్ పి ఎఫ్ దళాల సేవలు ప్రతి పౌరుడికి గర్వకారణమని అన్నారు. వారి అంకితభావం, దేశభక్తి, నిస్వార్థ సేవా తత్వం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని డోకూరి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న సి ఆర్ పి ఎఫ్ జవాన్లు మరియు వారి కుటుంబ సభ్యుల త్యాగాలను దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అన్నారు.

# తొమ్మిదవ రోజు భక్తిశ్రద్ధల మధ్య శ్రీకృష్ణ కాలచక్రం విశ్వశాంతి మహాయాగం

యాగాల ద్వారా ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయి

యజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి దంపతులు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తిలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్రం 91వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య తొమ్మిదవ రోజు వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి దివ్య మంగళ శాసనాల మేరకు నిర్వహిస్తున్న ఆయుధ చండీ, అతిరుద్ర మహాయాగంలో భాగంగా పలు విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 7:30 గంటలకు శ్రీ రుద్ర సహిత మృత్యుంజయ పాశుపతస్రా హోమములు చంద్రగ్రహ హోమములు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమశీలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాధవి దంపతులు హోమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. వారితోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హోమము లో పాల్గొన్న అనంతరం ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, యాగాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ రైతులు పాడి పంటలతో చల్లగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. అని నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు అన్నారు. సాయంత్రం 5 గంటలకు శత సహస్ర లక్ష పార్థివలింగాలకు పంచామృత మరియు విశేష అభిషేక క్రమర్చనలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని విశ్వశాంతి, లోకక్షేమం, కుటుంబ సౌభాగ్యం కోసం ప్రార్థనలు చేశారు. ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతుండటంతో భక్తులు అన్నా దాన కార్యక్రమంలో పాల్గొని స్వీకరించడం జరిగింది. ఈ మహాయాగ మహోత్సవాలు మరికొన్ని రోజుల పాటు కొనసాగనున్నాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ , ఎస్సీ ఎస్టీ కమిషన్ జిల్లా సభ్యులు జిల్లెల్ల రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్, రమాకాంత్ రెడ్డి, ఆర్య వైశ్య సంఘం నాయకులు రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ, గోవింద్ కృష్ణయ్య, సురేందర్ రెడ్డి, సురేష్, దొరమోని గణేష్, భాస్కర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆగస్టు 22, 23న ఐఎఫ్‌టీయూ నాలుగో రాష్ట్ర మహాసభలు

గోదావరిఖనిలో విజయవంతం చేయాలని

రాష్ట్ర అధ్యక్షుడు కె. విశ్వనాథ్ పిలుపు

మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

అగ్నిధార న్యూస్ ,(రామగుండం) :

భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) నాలుగో రాష్ట్ర మహాసభలను ఆగస్టు 22, 23 తేదీల్లో గోదావరిఖనిలోని అడ్డగుంట సిరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కె. విశ్వనాథ్ తెలిపారు. మహాసభల కరపత్రాలను ఆదివారం తిలక్‌నగర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం ఐఎఫ్‌టీయూ రాజీలేని పోరాటాలను కొనసాగిస్తోందన్నారు. విప్లవ కార్మిక ఉద్యమంలో అమరులైన కామ్రేడ్లు మధుసూదన్ రాజ్, కంది రాజారత్నం, మొండన్న, కుమారస్వామి, యు. రాములు, ఎస్. రాజమల్లు, జిన్నా అశోక్ల పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ కార్మిక ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయని విమర్శించారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కార్పొరేట్ సంస్థలకు ప్రాధాన్యం ఇస్తూ కార్మికుల హక్కులను బలహీనపరిచే చర్యలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. కార్మిక చట్టాలను కోడ్‌ల రూపంలో మార్చడం ద్వారా ఉద్యోగ భద్రత, ఉపాధి హక్కులు దెబ్బతింటున్నాయని అన్నారు. రానున్న రాష్ట్ర మహాసభల్లో కార్మిక వర్గ సమస్యలపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ పోరాట కార్యాచరణను రూపొందిస్తామని కె. విశ్వనాథ్ తెలిపారు. గోదావరిఖనిలో జరిగే మహాసభలను విజయవంతం చేసేందుకు సింగరేణి సంఘటిత, అసంఘటిత కార్మికులు, ప్రజలు, విద్యార్థులు, యువత, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఆర్థిక, నైతిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు దాముఖ లక్ష్మణ్, ఈ. రాజేందర్, భూసిపాక దేవన్న, ముత్తన్న, ఈ. రాయపోశం, ఐలన్న, మహిపాల్ రెడ్డి, ఆనంద్, రమేష్, యతిరాజ్ శ్రీనివాస్, పీఓడబ్ల్యూతో చెందిన నాయకురాలు తిరుమల, భూసిపాక సుశీల తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

టి.యు.సి.ఐ.ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా

కలెక్టర్ డాక్టర్. సత్య శారదకు వినతి పత్రం.

అగ్నిధారన్యూస్ వరంగల్

సోమవారం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ.యు.సి.ఐ) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హమాలి మిల్ వర్కర్స్ కు ఉపాధితో కూడిన సమగ్ర చట్టాన్ని రూపొందించి, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారదకి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా టి.యు.సి.ఐ. జిల్లా ఉపాధ్యక్షులు బోళ్ల రమేష్ మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో అనేక రంగాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులు 3 లక్షలకు పైనే ఉన్నారని, జట్టు, ముఠా, కాలస్తి, హమాలీ, దడవాయి లాంటి పేర్లతో పిలవబడే వీరికి ఎటువంటి రక్షణ లేదని, ఎగుమతి, దిగుమతి, తోలకం, గ్రేడింగ్, మోత, నెట్టుగట్టడం, తిరగవేయడం, ప్యాకింగ్, కుట్టు, సరుకు రవాణాలాంటి రకరకాల పనులు నిర్వహించే హమాలీల బ్రతుకులు కడు దుర్భరంగా వున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

వస్తువులు ఒకచోట నుండి మరోకరోటుకు రవాణా జరగాలంటే ఈ ముఠా కార్మికులు చేసే పని కీలకమైనది. నిత్యావసర వస్తువులు, కూరగాయలు, సమస్త వస్తువులను వినియోగదారులకు చేరవేయాలంటే హమాలీల పనే కీలకమైనదన్నారు. వీరు ఒక రోజు పనిచేయకపోతే సమస్త రవాణా స్తంభించి పోతుందని, అటువంటి ప్రధాన రంగాల్లో పనిచేస్తున్న హమాలీల స్థితిగతుల గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. వీరికి పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ., సౌకర్యాలు గాని, వైద్య సదుపాయాలు గాని, ప్రమాదాలకు నష్టపరిహారం, గ్రాట్యుటీ, బోనస్లు వర్తించడం లేదన్నారు. కేవలం సంఘ బలం ద్వారా, తమ ఐక్యత ద్వారా మాత్రమే కొన్ని హక్కులు అమలవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వపరంగా వీరికి ఎటువంటి రక్షణ కల్పించడం లేదు. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి హమాలీ మిల్ వర్కర్స్ కు ఉపాధి భద్రతతో కూడిన సమగ్ర చట్టం తెచ్చి, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గ్రైనైట్, మార్బుల్, రైస్ మిల్, ఆయిల్ మిల్, దాల్ మిల్, విత్తనశుద్ధి, మార్కెట్స్, స్పిన్నింగ్, జిన్నింగ్, గోదాంలలో పనిచేస్తున్న హమాలీ, కార్మికులందరికి కనీస వేతనాలను రూ॥లు 26 వేలుగా నిర్ణయించి, సామాజిక భద్రత కల్పించాలని,ఇతర రాష్ట్రాలు బిహార్, ఒరిస్సా యు.పి.ల నుండి వచ్చిన కార్మికులకు తగిన సామాజిక భద్రత, రక్షణ కల్పించాలని, ప్రభుత్వరంగ సంస్థల్లో, ప్రైవేట్ సంస్థలలో, గోడౌన్లలోను పనిచేసే హమాలీలకు, వర్కర్స్కు పి.ఎఫ్.. ఇ.ఎస్.ఐ. తక్షణమే అమలు చేయాలని,అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎస్ఓ) 1967లో జరిగిన సదస్సులో తీర్మానించినట్లు 50 కిలోలకు మించిన బరువును నిషేధించాలని, అర్హులైన హమాలీ కార్మికులందరికి వృద్ధాప్య ఫించన్ రూ 9000 ఇవ్వాలని, ప్రమాదంలో చనిపోయిన, శాశ్వత అంగవైకల్య మునకు గురైన హమాలీలకు రూ.10 లక్షలు నష్టపరిహారం, సహజ మరణాలకు రూ. 5 లక్షలు ఇవ్వాలని, మహిళా కార్మికులకు ప్రసూతి సౌకర్యాలను కల్పించాలని, ఇల్లు లేని ప్రతి హమాలి మిల్లు కార్మికునికి స్థలం కేటాయించి ఇల్లు కట్టించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీ.యు.సి.ఐ.జిల్లా నాయకులు మైదం పాణి,అంకూష్, సాగర్,నరేష్,పి. డి.ఎస్. యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రోన్ అకాడమీ...

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం డ్రోన్ అకాడమీ ద్వారా డీజీసీఏ సర్టిఫైడ్ శిక్షణను అందిస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ గుర్తింపు ఉన్న సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. : సినిమాల్లో కనిపించే అద్భుతమైన డ్రోన్ షాట్లు, రాజకీయ ర్యాలీల్లో తీసే ఏరియల్ వీడియోలు చూసి చాలా మంది డ్రోన్ ఎగరేయాలని అనుకుంటుంటారు. అయితే డ్రోన్‌ను ప్రొఫెషనల్‌గా నడపడం ఒక ప్రత్యేక నైపుణ్యం. అలాంటి వారికి తెలంగాణ ప్రభుత్వం డ్రోన్ అకాడమీ ద్వారా డీజీసీఏ సర్టిఫైడ్ శిక్షణను అందిస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ గుర్తింపు ఉన్న సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. అయితే, ఆదాయం విషయానికి వస్తే.. డ్రోన్ పైలెట్ ఆదాయం మీరు ఎంచుకున్న రంగాన్ని బట్టి మారుతుంది. వేలల్లో నుంచి లక్షల్లో కూడా ఆదాయం లభిస్తుంది.డ్రోన్ అంటే కేవలం ఒకే రకం కాదు. వినియోగాన్ని బట్టి అనేక రకాల డ్రోన్లు ఉంటాయి. వాటి పనితీరు, వినియోగం, భద్రతా నియమాలు, ఆపరేషన్ విధానాలపై పూర్తి స్థాయి శిక్షణ ఇస్తారు. కోర్సు పూర్తయిన తర్వాత డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి సర్టిఫికెట్ అందుతుంది. దేశంలో విమాన పైలెట్లకు కూడా ఇదే సంస్థ గుర్తింపు ఇస్తుండటంతో ఈ సర్టిఫికెట్‌కు మంచి ప్రాధాన్యం ఉంది.తెలంగాణ ప్రభుత్వం దీనికోసం ఒక వెబ్‌సైట్ తీసుకొచ్చింది. ఈ వెబ్ సైట్ లోకి వెళితే మీకు అందులో ఆప్షన్స్ వస్తాయి.



అందులో ఎన్ రోల్ ఆప్షన్ ఉంటుంది. దాని మీద క్లిక్ చేస్తే మీకు ఈ సంస్థ అందిస్తున్న కోర్సుల డిటెయిల్స్ కనిపిస్తాయి.

అందుబాటులో ఉన్న కోర్సులు..

డీజీసీఏ సర్టిఫైడ్ డ్రోన్ పైలెట్ ట్రైనింగ్ ఈ కోర్సులో చిన్న, మధ్య తరహా డ్రోన్లను సురక్షితంగా టేకాఫ్, ల్యాండింగ్, టర్నింగ్ చేయడం నుంచి పూర్తి స్థాయి ఆపరేషన్ వరకు నేర్పిస్తారు. డ్రోన్ పైలెట్‌గా కెరీర్ ప్రారంభించాలనుకునే వారికి ఇది ఉత్తమ కోర్సు.

**రెండు రోజుల డ్రోన్ వర్క్‌షాప్..**

ఇప్పటికే డ్రోన్ ఎగరేయడం తెలిసిన వారికి అడ్వాన్స్‌డ్ టెక్నిక్స్, కొత్త మోడళ్లపై అవగాహన కల్పించే శిక్షణ.వ్యవసాయ డ్రోన్ల ద్వారా పురుగుమందులు, ఎరువులు పిచికారీ చేసే విధానం నేర్పిస్తారు. డ్రోన్ ట్యాంక్ నింపడం, సమానంగా స్ప్రేయింగ్ చేయడం, సురక్షిత వినియోగంపై శిక్షణ ఉంటుంది.డ్రోన్ కెమెరా ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షించే విధానం నేర్పిస్తారు. పోలీస్ శాఖ, రాజకీయ ర్యాలీలు, పెళ్లిళ్లు, ఈవెంట్లు, వీడియో షూటింగ్‌లకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది.డ్రోన్ ద్వారా భూసర్వే, మ్యాపింగ్, డేటా విశ్లేషణ వంటి నైపుణ్యాలు నేర్పిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం, ప్రభుత్వ సర్వేల్లో వీటికి మంచి డిమాండ్ ఉంది.వ్యవసాయ డ్రోన్లను అసెంబుల్ చేయడం, లోపాలు గుర్తించడం, మరమ్మతులు చేయడం వంటి సాంకేతిక శిక్షణ అందిస్తారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు బీజేపీ రాష్ట్రవ్యాప్త ఉద్యమం



‘ఫీజుల బకాయి.. బీజేపీ లడాయి’ పోస్టర్ ఆవిష్కరణ

విద్యార్థులకు వెంటనే న్యాయం చేయాలి

: కందుల సంధ్యారాణి

అగ్నిధార న్యూస్ ,(రామగుండం):

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సంబంధించి ‘ఫీజుల బకాయి.. బీజేపీ లడాయి’ పేరుతో నిర్వహించనున్న కార్యక్రమాల పోస్టర్‌ను బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులపై ఆర్థిక భారం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నింటినీ విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ వారి పక్షాన నిలుస్తుందని, సమస్య పరిష్కారం వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి మిడివెల్లి ఆంజనీ ప్రసాద్, కో–ఇన్‌చార్జి సిలారపు కళ్యాణ్, అంతర్గాం మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్, జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, ఆకుల హరీష్, మాడ ప్రభాకర్ రెడ్డి, కొవ్వూరు లక్ష్మణ్, బాదావత్ అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రాజకీయ సాధికారతే సామాజిక న్యాయానికి పునాది

మండల్ కమిషన్ స్ఫూర్తితో ఓబీసీల ఐక్యత అవసరం

: దేవన్న

60 శాతం జనాభాకు తగిన ప్రాతినిధ్యం, అవకాశాలు కల్పించాలని పిలుపు

అగ్నిధార న్యూస్,(రామగుండం) :



భారతదేశంలో ఇతర వెనుకబడిన వర్గాల (ఓబీసీ/బీసీ) రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారతపై మరోసారి చర్చ మొదలైంది. మండల్ కమిషన్ నివేదిక స్ఫూర్తిని గుర్తు చేస్తూ పూర్వ విప్లవ ఉద్యమాల మిత్రుడు దేవన్న బీసీ వర్గాలు ఐక్యంగా చైతన్యవంతం కావాలని పిలుపునిచ్చారు.ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, 1980లో సమర్పించిన మండల్ కమిషన్ నివేదిక ప్రకారం దేశంలో వేల సంఖ్యలో వెనుకబడిన కులాలు ఉన్నాయని, ఓబీసీలు దేశ జనాభాలో అత్యంత పెద్ద సామాజిక వర్గాల్లో ఒకటిగా ఉన్నప్పటికీ, వారికి ప్రత్యేక రాజకీయ వేదిక, ఉమ్మడి ఎజెండా, సమగ్ర నాయకత్వం ఇంకా బలపడలేదని అభిప్రాయపడ్డారు.దీర్ఘకాలంగా పరిపాలనా వ్యవస్థలో అగ్రవర్ణాల ఆధిపత్యం కొనసాగుతోందని పేర్కొన్న ఆయన, దేశ సంపద, విద్య, ఉద్యోగాలు, అధికార వ్యవస్థల్లో బీసీలకు జనాభా నిష్పత్తికి అనుగుణమైన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.“బీసీ తెలుసుకో… మేలుకో… సమీకరించు… బోధించు… పోరాడు” అనే నినాదంతో సామాజిక చైతన్యాన్ని మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్యం, ప్రభుత్వ ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం తదితర రంగాల్లో ఓబీసీలకు తగిన వాటా కల్పించేలా విధాన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.రిజర్వేషన్ అంశంపై మాట్లాడుతూ, జనాభా నిష్పత్తి ఆధారంగా ఓబీసీలకు అధిక ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో 60 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే సమయంలో ఈ అంశం రాజ్యాంగ, న్యాయ, విధానపరమైన చర్చలకు సంబంధించినదని, ప్రభుత్వాలు, న్యాయస్థానాలు, రాజ్యాంగ సంస్థల పరిధిలో నిర్ణయించాల్సిన అంశమని నిపుణులు పేర్కొంటున్నారని గుర్తు చేశారు.సామాజిక న్యాయం సాధనకు బీసీ సంఘాలు, ప్రజాసంఘాలు, యువత, మేధావులు ఐక్యంగా ముందుకు రావాలని దేవన్న పిలుపునిచ్చారు. రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షిస్తూ సమాన అవకాశాల కోసం ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమాలు కొనసాగించాలని ఆయన సూచించారు.

## భూదాన్ భూముల పరిరక్షణ కోసం డిజిటల్ రికార్డులను రూపొందించాలి



సర్వోదయ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ శంకర్ నాయక్ డిమాండ్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

భూదాన భూములు అన్యాక్రాంతం అక్రమాలకు గురి అవుతున్నవి వాటి పరిరక్షణ కోసం ప్రత్యేక డిజిటల్ రికార్డులను రూపొందించాలని తెలంగాణ రాష్ట్ర సర్వోదయ అధ్యక్షులు ఆర్ శంకర్ నాయక్ నాగర్ కర్నూల్ జిల్లా సర్వోదయ సదృత కలిసి మాట్లాడడం జరిగింది రాష్ట్రంలో భూదాన్ భూములు 1.79 వేల ఎకరాల భూములలో కొన్ని అన్యాక్రాంతం,అక్రమాలకు, కబ్జాలకు గురి అవుతున్నవి వాటి విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణితో ఉన్నవి. పేదవారికి చెందవలసిన భూములను పట్టించుకోకపోవడం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో గల భూదాన్ భూములను రక్షించుటకు అన్ని జిల్లా కలెక్టర్లు ఆర్డీవోలు తాసిల్దార్లు కఠిన చర్యలు తీసుకొని అట్టి భూములను గుర్తించి ఆక్రమణకు గురి అయితే అందుకు కారణం అయినా వారికి నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాలని ఆ భూములలో భూదాన్ భూమి అని సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో, జిల్లా కార్యదర్శి వెంకటస్వామి,జిల్లా ప్రతినిధి జూపల్లి రాములు యాదవ్, మహిళా సంఘం అధ్యక్షురాలు ప్రవీణ,రాము యాదవ్, శివకుమార్,ఎం వెంకటస్వామి,కిషోర్ , రాఘవ, బాదం పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముల్కల్ల మల్లారెడ్డికి బీజేపీ నేతల ఘన నివాళి

**పార్టీ అభివృద్ధికి ఆయన సేవలు చిరస్మరణీయం**
**: డా. బోర్లకుంట వెంకటేష్ నేత**
**మంచిర్యాలలో సంతాప సభలో పాల్గొన్న బీజేపీ నాయకులు**

**అగ్నిధార న్యూస్,( మంచిర్యాల):**

భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షుడు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముల్కల్ల మల్లారెడ్డి మృతి పార్టీకి తీరని లోటని పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యుడు డా. బోర్లకుంట వెంకటేష్ నేత అన్నారు. పార్టీ బలోపేతం కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

ఇటీవల ముల్కల్ల మల్లారెడ్డి పరమపదించడంతో సోమవారం మంచిర్యాలలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో డా. బోర్లకుంట వెంకటేష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ రావు, జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి గోమాస



శ్రీనివాస్ తదితర నాయకులతో కలిసి మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఐఅనంతరం మాట్లాడుతూ, ముల్కల్ల మల్లారెడ్డి పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావంతో పనిచేసిన నాయకుడని, మంచిర్యాల జిల్లాలో బీజేపీ విస్తరణకు ఆయన విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ కార్యకర్తలకు మార్గదర్శిగా నిలిచిన ఆయన సేవలు పార్టీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఆయన మరణం బీజేపీ కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, మల్లారెడ్డి ఆశయాలను కొనసాగించడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని చెప్పారు. భగవంతుడు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. సంతాప సభలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ముల్కల్ల మల్లారెడ్డి సేవలను స్మరించుకుంటూ ఆయనకు నివాళులర్పించారు.

# హైకోర్టు ఉత్తర్వులు ఉన్నా భూమి కబ్జా యత్నం

**రాజకీయ అండతో ఆక్రమణలకు పాల్పడుతున్నారని బీఎస్పీ నాయకుడు పేగ నరేష్ ఆరోపణ**
**తనకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**అగ్ని ధార న్యూస్ (రామగిరి):**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిళ్ల గ్రామ శివారులో తనకు చెందిన భూమిని రాజకీయ అండతో ఆక్రమించే ప్రయత్నాలు జరుగుతున్నాయని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) సీనియర్ నాయకుడు పేగ నరేష్ ఆరోపించారు. సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన ఈ ఆరోపణలు చేశారు.సుందిళ్ల గ్రామ శివారులోని సర్వే నంబర్ 369లో తనకు, తన భార్య పేరుపై కలిపి సుమారు ఏడు ఎకరాల భూమి ఉందని, దాదాపు 40 ఏళ్లుగా ఆ భూమిని తాము సాగు చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. భూమికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలతో పాటు 2025, 2026 సంవత్సరాల్లో హైకోర్టు నుంచి తమకు అనుకూలంగా ఉత్తర్వులు కూడా వచ్చాయని పేర్కొన్నారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఓ బీఆర్ఎస్ నాయకుడు తన భూమిలో బలవంతంగా కమ్యూనిటీ హాల్ నిర్మించి, మధ్యలో రహదారి వేయించారని ఆరోపించారు. దీనిపై ప్రశ్నించగా సింగరేణి అవసరాల కోసం భూమి తీసుకుంటున్నామని, తగిన పరిహారంతో పాటు అదనంగా రెండు ఎకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చారని, అయితే ఆ హామీ అమలు కాలేదని తెలిపారు.

ప్రస్తుతం కొందరిని ప్రోత్సహిస్తూ తన భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, తాను భూమిని చదును చేసే పనులు చేపడుతుండగా ట్రాక్టర్‌ను అడ్డుకుని బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. పోల్స్, రేకులు, కట్టెలతో తాత్కాలిక నిర్మాణాలు ఏర్పాటు చేసి భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. హైకోర్టు ఉత్తర్వులు అమలయ్యేలా రెవెన్యూ, పోలీసు అధికారులు వెంటనే జోక్యం చేసుకుని తన భూమిని రక్షించాలని పేగ నరేష్ ప్రభుత్వాన్ని కోరారు. భూ ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



# తాడిచెర్ల-2 ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి

**స్థానిక యువతకు వెయ్యి ఉద్యోగాలు.. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు కనీసం రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలి**
**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి**

**అగ్నిధార న్యూస్,(న్యూఢిల్లీ):**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి కీలకమైన తాడిచెర్ల-2 బొగ్గు గని ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడంతో పాటు స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం కల్పించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, తెలంగాణ గనులు, కార్మిక శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డిని కోరారు.

సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి తాడిచెర్ల-2 ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. ప్రాజెక్టు పనులు జాప్యం కాకుండా త్వరితగతిన పూర్తి చేసి స్థానిక ప్రాంత అభివృద్ధికి దోహదపడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తాడిచెర్ల-2 ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు కనీసం వెయ్యి ఉద్యోగాలు కల్పించాలని, ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలకు చెందిన యువకులకు నియామకాలలో తొలి ప్రాధాన్యం



ఇవ్వాలని కోరారు. అలాగే ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులైన కుటుంబాలకు పునరావాస, పునర్నిర్మాణ (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీ కింద సమగ్ర సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

సింగరేణి సంస్థలో పదవీ విరమణ పొందిన కార్మికులు ప్రస్తుతం తక్కువ పెన్షన్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి కనీస నెలవారీ పెన్షన్ రూ.10,000 అందేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వేలాది మంది రిటైర్డ్ కార్మికుల సమస్యను సానుభూతితో పరిశీలించి పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా సింగరేణి సంస్థ అభివృద్ధి, బొగ్గు గనుల విస్తరణ, గనుల ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కూడా కేంద్ర మంత్రితో విస్తృతంగా చర్చించారు. ఈ అంశాలపై స్పందించిన కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, సంబంధిత ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని తెలిపారు. తాడిచెర్ల-2 ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడం, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన, పునరావాస ప్యాకేజీ అమలు, సింగరేణి పదవీ విరమణ పొందిన కార్మికుల పెన్షన్ అంశాలపై సంబంధిత శాఖలతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పెద్దపల్లిలో అడ్వాన్స్‌డ్ శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కృషి

**కేంద్ర మంత్రి జయంత్ చౌదరితో ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మంత్రి వివేక్ వెంకటస్వామి భేటీ**
**నైపుణ్యాభివృద్ధి, యువత ఉపాధి అవకాశాలపై చర్చ**

**అగ్నిధార న్యూస్,(న్యూఢిల్లీ)**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తరించడంతో పాటు అడ్వాన్స్‌డ్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, తెలంగాణ గనులు, కార్మిక శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ సహాయ మంత్రి, విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరిని కోరారు.సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన వారు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించే కార్యక్రమాలు, అడ్వాన్స్‌డ్ శిక్షణ కేంద్రాల ఏర్పాటు, పారిశ్రామిక శిక్షణా సంస్థల బలోపేతం, కేంద్ర ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి పథకాల సమర్థ అమలు తదితర అంశాలపై చర్చించారు.ముఖ్యంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాల్లో శిక్షణ అందించడంతో పాటు శిక్షణ అనంతరం పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు.అదేవిధంగా స్కిల్ ఇండియా కార్యక్రమం ద్వారా మరిన్ని శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ, ధ్రువీకరణ పత్రాలు, ఉద్యోగ అవకాశాలను విస్తరించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై స్పందించిన కేంద్ర మంత్రి జయంత్ చౌదరి, సంబంధిత ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి అడ్వాన్స్‌డ్ శిక్షణ కేంద్రాల ఏర్పాటు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల విస్తరణ, స్థానిక యువతకు మరింత ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



## గండీడ్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన పరిగి ఎమ్మెల్యే

**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్/గండిడ్:**

మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈరోజు నిర్వహించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే టిపిసిసి ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన అర్హులైన 74 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116/-చొప్పున మొత్తం రూ.74,08,584 రూపాయలు విలువగల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంత లక్ష్మారెడ్డి గండీడ్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ కమతం శ్రీనివాసరెడ్డి గండీడ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు భగవంతు రెడ్డి మండల తాసిల్దార్ మల్లికార్జునరావు రేగరి శ్రీనివాస్ రెడ్డి, అధికారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి



**నంచర్ల గ్రామంలో ఇంటింటికి మొక్కల పంపిణీ**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్, జూలై 27**

ప్రతి వ్యక్తి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, మొక్కలతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని నంచర్ల గ్రామ సర్పంచ్ గాయత్రీ దేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ అన్నారు. సోమవారం నంచర్ల గ్రామంలో ఇంటింటికి నాటుకునే మొక్కలను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెట్లు పెంచడం ద్వారా సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. పచ్చని తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పరిరక్షించడం కూడా ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్కిచేరుకు తండా సర్పంచ్ సోమ్లా నాయక్, నంచర్ల డిప్యూటీ సర్పంచ్ గున్ని సుమిత్రా లక్ష్మణ్, వార్డ్ నెంబర్ చెన్నారెడ్డి, గువ్వ మాధవులు, పంచాయతీ కార్యదర్శి శ్యామ్, ఫీల్డ్ అసిస్టెంట్ కేశవులు, రైతులు బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రెసిడెంట్ బిక్షపతి, ఎండి ఈసా, జె తిరుమలరెడ్డి, జె వీరాజీ, జె నవీన్ కుమార్, పి తిరుపతయ్య, రంగారెడ్డి, భీమ్ రెడ్డి, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

## హైకోర్టు ఆదేశాలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

**పేదల ఇళ్ల కూల్చివేతలపై రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి**
**సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్**

**అగ్నిధార న్యూస్,(హైదరాబాద్):**




హైడ్రా కమిషనర్‌ను తొలగించాలని హైకోర్టు ఆదేశించడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ, ఏకపక్ష పాలనకు నిదర్శనమని సమత సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ విమర్శించారు.సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాల తొలగింపు పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల నివాసాలను ఇష్టారాజ్యంగా కూల్చివేసిన ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు గట్టి హెచ్చరికగా నిలిచిందన్నారు. చట్ట పరిరక్షణ బాధ్యత వహించాల్సిన ప్రభుత్వ యంత్రాంగమే న్యాయస్థానాల ఆదేశాలను పదేపదే ఉల్లంఘించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు.హైడ్రా వ్యవహారంలో న్యాయస్థానం ఇప్పటికే పలుమార్లు తీవ్ర ఆక్షేపణలు వ్యక్తం చేసి, అవసరమైతే కఠిన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించినప్పటికీ అధికారుల వైఖరిలో మార్పు కనిపించలేదని అన్నారు. ప్రభుత్వ చర్యలు పారదర్శకంగా, చట్టబద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.పెద్దల అక్రమ నిర్మాణాల విషయంలో ఒక విధానం, పేదల విషయంలో మరో విధానం అనుసరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని డా. మార్షల్ దుర్గం నగేష్ విమర్శించారు. చట్టం ముందు అందరూ సమానమే అనే సూత్రాన్ని ప్రభుత్వం ఆచరణలో చూపించాలని, పేదల హక్కులు, నివాస భద్రతను కాపాడేలా పారదర్శక విధానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు సూచనలను ప్రభుత్వం పూర్తిగా గౌరవించి, న్యాయస్థానాల ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించడంతో పాటు భవిష్యత్తులో ఇటువంటి వివాదాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు ప్రతి కుటుంబానికి ఆరోగ్యం



**జూలపల్లి గ్రామంలో సర్పంచ్ శేఖర్ యాదవ్ అధ్యక్షతన జలసిరి పై గ్రామ సభ**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ దగ్గర సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో జలసిరి గ్రామసభ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ అధ్యక్షత వహించగా, ఉప సర్పంచ్ ఇంద్రకంటి శ్రీశైలం గౌడ్ పంచాయతీ కార్యదర్శి విజయభాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టనున్న ఇంటింటికి ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సోక్ పిట్స్, ప్రతి రైతుకు పంట కుంటలు, ప్రతి గ్రామానికి ఊట కుంటలు వంటి జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు సంబంధించిన కార్యక్రమాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఏపీఓ కృష్ణయ్య జీపీఓ నరసింహ ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, ప్రభుత్వ అధికారులు, రైతులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధితో పాటు నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజల సహకారంతో జూలపల్లిని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

మంగళవారం 28 జూలై 2026
అగ్నిధార

# అంధకారంలో జనగామ ప్రధాన రహదారి ..

అవస్థలతో ప్రజలు
వీధి దీపాల ఏర్పాటులో నిర్లక్ష్యం
మున్సిపల్ కార్పొరేషన్, సింగరేణిపై సీపీఐ విమర్శలు

అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ జనగామ ప్రధాన రహదారిపై వెంటనే సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తొడుపునూరి రమేశ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. రహదారి విస్తరణ పనుల సందర్భంగా తొలగించిన విద్యుత్, సోలార్ లైట్లను నెలలు గడిచినా తిరిగి ఏర్పాటు చేయకపోవడం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. 2025 నవంబర్‌లో ప్రధాన రహదారి విస్తరణ కోసం ఇరువైపులా ఉన్న విద్యుత్, సోలార్ లైట్లను తొలగించడంతో పాటు కొత్త సోలార్ లైట్ల ఏర్పాటుకు గుంతలు తవ్వి పనులను మధ్యలోనే నిలిపివేశారని ఆరోపించారు. ఇప్పటి వరకు మున్సిపల్ కార్పొరేషన్, సింగరేణి ఆర్‌జీ-1 అధికారులు



స్పందించకపోవడం బాధాకరమన్నారు.ంరాత్రి వేళల్లో రహదారి పూర్తిగా చీకటిమయంగా మారడంతో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గోదావరిఖనికి వెళ్లి తిరిగి వచ్చే ప్రజలు భయాందోళనల మధ్య ప్రయాణించాల్సి వస్తోందని, ప్రమాదాలు, చోరీలు జరిగే అవకాశాలు కూడా



పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి జనగామ ప్రధాన రహదారిపై సోలార్ వీధి దీపాల ఏర్పాటును పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానిక ప్రజలను సమీకరించి సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# భూభారతి రీ సర్వేకు ప్రజల సహకారం అవసరం

నంచర్లలో అవగాహన సమావేశం.. పేద రైతులకు న్యాయం

అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:

మహమ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో భూభారతి భూ రీ సర్వే కార్యక్రమంపై సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అవగాహన సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎస్. గాయత్రిదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడి అశోక్, తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి, ఆర్ఐ మహమ్మద్ ఫాయాజ్ అహ్మద్, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ భూభారతి రీ సర్వే కార్యక్రమం ద్వారా గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, రహదారులు, ఇతర ప్రజా ఆస్తుల సరిహద్దులను కచ్చితంగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని ప్రతి భూ యజమాని తన భూమిని తప్పనిసరిగా సర్వే చేయించుకోవాలని, సర్వే బృందానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ ప్రక్రియ వల్ల భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గి, భూ రికార్డులు



పారదర్శకంగా ఉంటాయని వివరించారు. అనంతరం కేఎం నారాయణ మాట్లాడుతూ నంచర్ల గ్రామంలోని 663 సర్వే నంబర్ పరిధిలో ప్రభుత్వం గతంలో పలువురు నిరుపేదలకు సాగు కోసం భూములు కేటాయించిందన్నారు. ఆ భూముల్లో రైతులు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని చెప్పారు. అయితే ఇటీవల అటవీ శాఖ అధికారులు ఆ భూములను అటవీ భూములుగా పేర్కొంటూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేదలకు కేటాయించిన భూముల



విషయంలో స్పష్టత తీసుకువచ్చి, సాగు చేస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. రైతుల హక్కులను కాపాడుతూ సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు. భూభారతి రీ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు.

# లింగ నిర్ధారణ చట్ట విరుద్ధం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.
సహజ ప్రసవాలను ప్రోత్సహించి, అనవసర సిజేరియన్ శస్త్రచికిత్సలను తగ్గించాలి
పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, జూలై-27:

గర్భంలోని శిశువు లింగాన్ని స్కానింగ్ ద్వారా నిర్ధారించి వెల్లడించడం చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రీ-కన్సెప్షన్ అండ్ ప్రీ-నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ జిల్లా సలహా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని సంబంధిత వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని, గర్భంలోని శిశువు లింగాన్ని వెల్లడించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ



ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. స్కానింగ్ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి చట్ట ఉల్లంఘనలకు అవకాశం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో సహజ ప్రసవాలను మరింతగా ప్రోత్సహించాలని, అనవసర సిజేరియన్ శస్త్రచికిత్సలను తగ్గించే దిశగా వైద్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు సహజ ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.పీసీపీఎన్‌డీటీ చట్టం అమలులో భాగంగా ప్రతి స్కానింగ్‌కు సంబంధించిన ఎఫ్-ఫారం ను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. స్కానింగ్ కేంద్రాల కొత్త నమోదులు, లైసెన్స్ పునరుద్ధరణలు నిబంధనల ప్రకారం పూర్తిగా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్కానింగ్ కేంద్రాల నిర్వహణలో అన్ని నిబంధనలు పాటించేలా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, గర్భిణుల సంక్షేమం, తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి డా. పవిత్ర,ప్రోగ్రాం అధికారి లక్ష్మీ భవాని, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. శ్రీరాములు, సంబంధిత ఎస్ఐ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమతామూర్తిని కుటుంబసమేతంగా దర్శించుకున్న త్రిపుర బీజేపీ ఎంపీ బిప్లబ్ కుమార్ దేవ్

**రంగారెడ్డి** త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, భారతీయ జనతా పార్టీ ఎంపీ బిప్లబ్ కుమార్ దేవ్ తన కుటుంబసమేతంగా విచ్చేసి శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్లో సమతామూర్తి (స్టాట్యూడ్ ఆఫ్ ఈక్వాలిటీ) ని దర్శించుకున్నారు. భగవద్రామానుజాచార్యుల పవిత్ర దివ్యమూర్తిని కుటుంబంతో సహా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, సమాజంలో సమత, సిద్ధాంతాలను పెంపొందించేందుకు రామానుజుల వారి బోధనలు ఎంతో దివ్యమైనవని కొనియాడారు. అనంతరం శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామివారిని బిప్లబ్ దేవ్ దంపతులు, కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామివారు మంగళాశాసనాలు చేసారు ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా జీయర్ స్వామివారి ద్వారా బిప్లబ్ కుమార్ దేవ్ అడిగి తెలుసుకున్నారు. సమతామూర్తి ప్రాంగణంలోని 108 దివ్యదేశాల ఆలయాలు, ప్రాంగణ విశేషాలను కుటుంబంతో కలిసి తిలకించి తన సంతోషాన్ని వ్యక్తం చేసిన ఆయన, భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ వ్యాప్తికి చిన్న జీయర్ స్వామివారు చేస్తున్న సేవలకు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మై హోమ్ గ్రూప్ చైర్మన్ జూపల్లి జగపతిరావు , ఆశ్రమ ప్రతినిధులు మరియు ఇతర ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్... సర్కార్ సంచలన నిర్ణయం..

**హైదరాబాద్ :** ధరణి పోర్టల్ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోర్టల్ అమలు, టెండర్ ప్రక్రియ, డేటా భద్రత తదితర అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు డీజీ చారు సిన్హా నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన స్పెషల్ ఎంక్వైరీ టీమ్ ను ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ రూపకల్పన నుంచి అమలు వరకు జరిగిన అన్ని ప్రక్రియలను ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించనుంది.ధరణి పోర్టల్ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోర్టల్ అమలు, టెండర్ ప్రక్రియ, డేటా భద్రత తదితర అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు డీజీ చారు సిన్హా నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన స్పెషల్ ఎంక్వైరీ టీమ్ ను ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ రూపకల్పన నుంచి అమలు వరకు జరిగిన అన్ని ప్రక్రియలను ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించనుంది. ముఖ్యంగా టెండర్ ప్రక్రియలో నిబంధనలు పాటించారా,

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, జూలై 27:

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాముల తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.రామగుండం నగరానికి చెందిన సాదు సత్తెమ్మ తనకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల గోదావరిఖనిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కు రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీకి చెందిన జి. మల్లేశం హన్మండ్లపల్లి గ్రామం సర్వే నెంబర్ 77ఇ లో 2 ఎకరాలు 28 గుంటల భూమి తాతల నుంచి వస్తుందని దాని వారసత్వ హక్కు దారులకు పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ సుల్తానాబాద్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎలిగేడు మండలం బుర్హాన్ మియాపేట గ్రామానికి చెందిన గౌర వెంకటయ్య మోసపూరితంగా తన కొడుకు పేరున తదనంతరం భార్య పేరును మార్పిడి చేసుకున్న ఇంటిని మళ్లీ తనపై మార్పిడి చేయాలని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.డి.ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## తెలంగాణ ఫ్యూచర్ సిటీ కమిషనర్ నీ కలిసిన మాజీ మండల అధ్యక్షుడు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



తెలంగాణ ఫ్యుచర్ సిటీ మరియు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కలెక్టర్ కె శశాంక నీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్ ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ సర్వే పూర్తయిన సందర్భంగా అభినందనలు

సన్మానించిన తాహాసిల్దార్ కార్తీక్

అగ్నిధార న్యూస్

వెల్దండ మండలంలోని తిమినోని పల్లి గ్రామంలో ఎస్ఐఆర్ సర్వే 100% విజయవంతంగా పూర్తయిన సందర్భంగా బిఎల్ఓ అలివేల అలివేల సూపర్వైజర్ రమేష్ యాదవ్, గ్రామ పరిపాలన అధికారి సిద్ధప్ప తో పాటు ముగ్గురికి తాహాసిల్దార్ కార్తీక్ అభినందించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు, సర్వే నిర్వహించిన సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు అందరి సహకారం, సమన్వయం మరియు బాధ్యతాయుతమైన భాగస్వామ్యంతో ఈ సర్వేను విజయవంతంగా పూర్తి చేయడం ఆనందదాయకం. ఇలాగే గ్రామ అభివృద్ధికి ప్రతి కార్యక్రమంలో అందరూ సహకరించాలని తహ సిల్దార్ కార్తీక్ తెలిపారు.

## జగదేవపూర్ రైతు వేదికలో విత్తన మేళా ప్రారంభం



అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ రైతు వేదికలో ఈరోజు ప్రారంభమైన రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాల విత్తన మేళా కార్యక్రమాన్ని ఆత్మ కమిటీ సభ్యులు బ్రహ్మచారి, నర్సింలు ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి యు. వసంతరావు మాట్లాడుతూ, ప్రస్తుత వానాకాలంలో ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల కందులు, పెసలు, మినుములు, మొక్కజొన్న, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, అందుబాటులో ఉన్న తేమను సద్వినియోగం చేసుకొని శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని రైతులకు వివరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల స్పెషల్ ఆఫీసర్ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీ సుదర్శన్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత వానాకాలంలో వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉన్న ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా దిగుబడితో పాటు ఆర్థికంగా కూడా ప్రయోజనం పొందవచ్చని సూచించారు. రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని ఆయన కోరారు.ఈ విత్తన మేళాలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచడంతో పాటు వాటి సాగు విధానాలపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శరణ్య, సాయి ప్రసన్న, కృష్ణమూర్తి, కిరణ్, మండలంలోని విత్తన డీలర్లు నాగరాజు, చంద్రశేఖర్, సురేష్, మహిపాల్, ప్రసాద్, సిద్ధు, వ్యవసాయ కళాశాల సిరిసిల్ల కృషి అనుభవ విద్యార్థులు, జగదేవ్‌పూర్ మండలంలోని వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి..

టీయూడబ్ల్యూజే హెచ్ 143 జాతీయ కౌన్సిల్ సభ్యులు అంకరి ప్రకాష్.

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి జూలై 27 :



పెద్దపల్లి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ వంద శాతం రాయితీ విద్యను అందించాలని టి యు డబ్ల్యూజే హెచ్ 143 నేషనల్ కౌన్సిల్ సభ్యులు, పెద్దపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ మెంబర్ అంకరి ప్రకాష్, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ లు విజ్ఞప్తి చేశారు. సోమవారం టీయూడబ్ల్యూజే హెచ్- 143 ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంకరి ప్రకాష్ మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా దాదాపు 500 మంది వరకు అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని, మరో 200 వరకు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని వారి పిల్లలందరికీ రాయితీపై విద్యను పొందే అవకాశం కల్పించాలని కోరారు. గతంలో జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలు ఒకరికి పూర్తి ఉచితంగా మరొకరికి 50 శాతం రాయితీ విద్యను అందించారని, కానీ ఈ ఏడాది జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించే అవకాశాన్ని కల్పించాలని వినతి పత్రం కోరారు. జర్నలిస్టుల విజ్ఞప్తిని జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో రాయితీ విద్యను అందించేందుకు కృషి చేస్తానని ఉన్నారు తెలిపారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తిర్రి తిరుపతి గౌడ్, కత్తెర్ల తిరుపతి యాదవ్, అర్కుట మల్లేష్ యాదవ్, కొయ్యడ తిరుపతి యాదవ్, మేకల సంతోష్, మాచర్ల వంశీ, తిర్రి సుధాకర్ గౌడ్, సుంకె రాజు, నల్లపు తిరుపతి, మార్వాక అంజి, తూర్పాటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## గ్రామంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఏఈని కలిసిన సర్పంచ్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రం అందజేసిన సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి ఉప సర్పంచ్ నిజాముద్దీన్ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో తరచూ విద్యుత్ అంతరాయాలు, తక్కువ వోల్టేజ్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పాత శిథిలావస్థకు చేరిన స్తంభాలను తీసివేసి వాటి స్థానంలో కొత్త స్తంభాలు వేయాలని కోరారు సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై ఏఈ శ్రీనివాస్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, వార్డు సభ్యులు వట్టేపు కిషోర్, సందడి పర్వత రెడ్డి, అక్షయ విశ్వేశ్వర్, ఆదిరాల యాదయ్య, స్వాతి బాలరాజు, అనురాగ జంగయ్య, అలివేల జంగమయ్య, పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com